సాక్షి 24|7

జగిత్యాల

గురువారం 24-8-2017




వివరాలు 15లో▸

వడివడిగా రోళ్లవాగు..!

- శరవేగంగా భూసేకరణ ప్రక్రియ
- ఊపందుకున్న ప్రధాన కట్ట పనులు
- 193 ఎకరాల పట్టాభూమి సేకరణకు త్వరలోనే నోటిఫికేషన్
- అటవీశాఖకు కోరిన చోట భూమి..
- ప్రత్యేక దృష్టిసారించిన కలెక్టర్, ఆర్డీవో

రోళ్లవాగు ప్రాజెక్టు అంచనా విలువ	రూ.60.235కోట్లు
ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం	0.250 టీఎంసీలు
ప్రతిపాదిత నీటి నిల్వ సామర్థ్యం	0.949 టీఎంసీలు
ఆయకట్టు	14వేల ఎకరాలు
లబ్ధి పొందనున్న గ్రామాలు (ధర్మపురి, బీర్‌పూర్ మండలాలు)	25
తూముల సంఖ్య	02
భూసేకరణ లక్ష్యం	824.53 ఎకరాలు

ఏ మందు కొట్టాలో అర్థమయితలేదు..



నాలుగెకరాల్లో పత్తి ఏసిన. ఇప్పటికే రెండుసార్లు మందు కొట్టిన. వానలకు ముడుత రోగం అచ్చింది. ఇప్పటికే ఎరువులకు రూ.40 వేలు ఖర్సయినయి. పురుగుమందులు తెద్దామంటే ఏ మందు కొట్టుడో అర్థమయితలేదు. వ్యవసాయ అధికారులు ఏం చెబుతలేరు. తెల్వని మందులు కొడితే ఖర్చులు మీద పడుతున్నయి.

–గురిజాల రాజిరెడ్డి, గొల్లపల్లి



భీంరాజ్‌పల్లిలో ఆకుముడత సోకిన పత్తి పంట

తెగులు.. దిగులు

- వర్షాలతో పత్తికి చీడ..
- పంటను ఆశించిన ఆకుముడత
- ప్రారంభ దశలో పచ్చ దోమ, పేనుబంక తెగుళ్లు
- వ్యవసాయాధికారుల సూచనలు అంతంతే..
- ఆందోళనలో అన్నదాత

జగిత్యాల అగ్రికల్చర్/గొల్లపల్లి: వరుసగా కురుస్తున్న వర్షాలు రైతన్నలకు ఓ వైపు మేలు చేస్తుంటే.. మరోవైపు ఆందోళనకు గురిచేస్తున్నాయి. రోజుల తరబడి పంట చేలలో నీరు నిల్వ ఉండడంతో తెగులు భయం వెంటాడుతోంది. ఇప్పటికే పత్తిపంటను ఆకు ముడత రోగం ఆశిస్తోంది. పచ్చదోమ, పేనుబంక ముప్పు పొంచి ఉంది. వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో తగిన సూచనలు ఇవ్వకపోవడంతో అన్నదాత ఆందోళనకు గురవుతున్నాడు.

జిల్లాలో 25వేల ఎకరాల్లో పత్తి

జిల్లాలో దాదాపు 25 వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నట్లు వ్యవసాయాధికారుల అంచనా. ఎక్కువగా నల్లరేగడి నేలలున్న కొడిమ్యాల, ధర్మపురి, గొల్లపల్లి, పెగడపల్లి, వెల్గటూర్ మండలాల్లో

-మిగతా 15లో▸

రైతుకో మొక్క...

జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామం మరో కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. ప్రతి రైతు ఒక్క మొక్క నాటాలని, అది పెరిగే వరకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ శరత్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.

-16లో▸



మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..

సెల్ఫీ తీసి పంపండి



రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి.

మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి పంపండి మీ పేరు, చిరునామా కూడా పంపండి.

ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం ప్రచురిస్తాం

వాట్సాప్ చేయాల్సిన నంబర్:

99488 26740

పేద కుటుంబానికి ఫేస్‌బుక్ అండ

- రూ.1.06లక్షల సాయం
- ఇల్లుతోపాటు బాత్ రూం నిర్మాణం

-2లో▸

FOCUS

జీవనోపాధి మూరలేదా?

7లో▸

పేద కుటుంబానికి 'ఫేస్‌బుక్' అండ


పూర్తి దశకు చేరుకున్న ఇంటి నిర్మాణం

ధర్మపురి: పేద కుటుంబానికి ఫేస్‌బుక్ మిత్రులు అండగా నిలిచారు. మంచిర్యాల జిల్లా బెల్లంపెల్లికి చెందిన లక్కపట్ల పుష్ప పేదరికంతో బాధపడుతూ.. కూలీనాలీచేసుకుంటూ.. వికలాంగురాలైన తన చెల్లెలి కూతుర్ని పోషిస్తూ గుడారంలో నివాసముంటున్నారు. పుష్పకు ఇద్దరు అక్కలు, ఇద్దరు చెల్లెలుండగా.. అక్కల వివాహాల అనంతరం చెల్లెల పెళ్లి బాధ్యతలు తీసుకుని తాను అవివాహితగా ఉంటోంది. చెల్లి భర్త చనిపోగా.. ఆమె కూతురు పుట్టుకతో వికలాంగురాలైన రమ్యను దత్తత తీసుకొని పోషిస్తోంది. కడుపేదరికంలో ఉండగా.. వీరి దీన పరిస్థితిని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేశ్ మంచిర్యాల జిల్లా బెల్లంపెల్లిలోని మై హాట్ బీట్ అనే స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుల ద్వారా తెలుసుకుని స్పందించాడు. ప్రతి నెల ఓ పేద కుటుంబానికి ఫేస్‌బుక్ మిత్రుల సాయంతో చేయూతనిస్తున్న రమేశ్.. ఈనెల 1న వీరి కుటుంబానికి ఇంటినిర్మాణం కోసం సాయం అందించాలని కోరుతూ ఫేస్‌బుక్‌లో పోస్టు చేసి రమ్య బ్యాంకు ఖాతాను పొందుపర్చాడు.

స్పందించిన ఫేస్‌బుక్ మిత్రులు

ఫేస్‌బుక్ పోస్టుకు దేశవిదేశాల్లో ఉంటున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన ఫేస్‌బుక్ మిత్రులు స్పందించి రూ.1.06లక్షల సాయం అందించగా.. వాటితో ఇంటితోపాటు బాత్‌రూం పనులు చేపట్టారు. పనులు పూర్తి దశకు చేరాయి. మరో రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయని, ఈనెల 27న నూతనగృహం ప్రారంభోత్సవం కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు, ముఖ్య అతిథిగా కలెక్టర్ లేదా పోలీస్ ఉన్నతాధికారిని ఆహ్వానిస్తామని రమేశ్ తెలిపారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకు

(ప్రభుత్వ రంగ బ్యాంకు)

రీజనల్ ఆఫీస్, కరీంనగర్. ఫోన్: 0878-2231570

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన ఖాతాదారులు మా శాఖలయందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణము పొంది గడువు తీరిన మీదట నోటీసులు పంపించినప్పటికీ సదరు ఋణములు తీర్చనందున బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములు తేది: 31-08-2017 (గురువారం) సా।। 4:30 ని।।లకు సంబంధిత బ్యాంకు శాఖ ఆవరణలో వేలం వేసి అట్టి సొమ్మును వారి బకాయిలకు జమ చేసుకొనుటకు నిర్ణయించడమైనది. వేలంలో పాల్గొనదలచిన వారు రూ।। 10,000/- ధరావత్తు చెల్లించి అడ్రస్‌ప్రూఫ్‌తో పాటలో పాల్గొనవచ్చును. ఏ కారణము చేతనైనా వేలం నిలిపివేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి సర్వాధికారము కలదు. వేలం తర్వాత అప్పు మిగిలి ఉన్నచో సదరు ఖాతాదారు నుండి చట్టప్రకారం రాబట్టుకోబడును. ఖాతాదారులు ఈ ప్రకటననే చివరి నోటీసుగా భావించగలరు.

క్ర.సం.	ఋణగ్రహీత పేరు	గ్రామము	అకౌంట్ నెంబర్	గ్రాస్ వెయిట్
	బ్రాంచి: అల్లీపూర్, ఫోన్: 9491041842			
1.	ఏనుగు సుదర్శన్, తం: శంకర్‌రెడ్డి	ఆలూర్	79037662900	46.6
	బ్రాంచి: బండలింగాపూర్, ఫోన్: 9491041867			
2.	పోడేటి సత్తమ్మ, భ: సాయన్న	బండలింగాపూర్	7903643771	19.01
	బ్రాంచి: బస్వాపూర్, 9491041866			
3.	భద్రు బోనోతు, తం: వెంకట్	ఆరెపల్లి	79036781258	53
4.	వెంకవ్వ కనిశెట్టి, భ: వీరయ్య	సముద్రాల	79036781258	21.4
5.	రవి గుండ, తం: కొమురయ్య	సముద్రాల	79037033040	10
6.	లచ్చవ్వ, A S లక్ష్మి సనడి, భ: కనకయ్య	బస్వాపూర్	79037676990	32.3
7.	దుర్గయ్య మంద, తం: చిన్న బాలయ్య	పోరెడ్డిపల్లి	79037701076	25.2
8.	జ్యోతి ర్యాగటి, వెంకటయ్య	నాగసముద్రాల	79037842870	16.4
9.	రాజవ్వ పురుమల్ల, సత్తయ్య	సముద్రాల	79037866200	3.5
10.	రాజవ్వ బోయిని, మల్లయ్య పి.	పోరెడ్డిపల్లి	79037917020	10.6
11.	లావణ్య పుల్లూరి, శంకరయ్య	బస్వాపూర్	79037993986	20.6
12.	ఎల్లయ్య కుంచం, తం: ఐలయ్య	బస్వాపూర్	79038068153	20
13.	రవీందర్ రెడ్డి చింతనపల్లి, తం: లక్ష్మారెడ్డి	నాగసముద్రాల	79038168908	24.1
14.	పురుమల్ల లచ్చవ్వ, వెంకటయ్య	సముద్రాల	79037306633	73.6
	బ్రాంచి: చెంజర్ల, ఫోన్: 9491041815			
15.	శ్యామంతుల రవి, తం: చిన్ రాజయ్య	నిజాయితీగూడెం	79037587465	37.8
16.	గుమ్మడి తిరుపతి, తం: కనకయ్య	నిజాయితీగూడెం	79037606434	85.8
17.	బొల్ల కవిత, రాజు	చెంజర్ల	79037645930	52.2
18.	అంజయ్య బుడ్డుల, తం: పర్శరాములు	వన్నారం	79038061985	35
	బ్రాంచి: ఎలబోతారం, ఫోన్: 9491041822			
19.	రవీందర్‌రావు దామెర, తం: వెంకటయ్య	మారుతినగర్	79036765565	39.8
20.	దాడి తిరుపతి, తం: ఎల్లయ్య	రాయికల్/సైదాపూర్	79037830466	30.1
21.	శ్రీనివాస్ పుండ్ర, తం: తిరుపతిరెడ్డి	రాయికల్/సైదాపూర్	79037919492	11
22.	బత్తుల సుధాకర్, తం: కమలయ్య	బొమ్మకల్/సైదాపూర్	79038028631	89.6
	బ్రాంచి: గర్రెపల్లి, ఫోన్: 9491041834			
23.	కుర్రె కొమురమ్మ, భ: రాజయ్య	సాంబయ్యపల్లి	79031239015	20
	బ్రాంచి: గొల్లపల్లి, ఫోన్: 9491041805			
24.	పెంజర్ల శ్రీనివాస్, తం: బాలయ్య	గొల్లపల్లి	79036654548	76
25.	కొండ గోదావరి, ఫక్కీన్ గౌడ్	గొల్లపల్లి	79036820890	52.6
26.	వెంకవ్వ సంబు, భీరయ్య	తిమ్మాపూర్	79036923385	23.7
27.	చల్ల గోపాల్‌రెడ్డి, తం: తిరుపతిరెడ్డి	రాజన్నపేట్	79036929682	27.18
28.	సుజాత కత్తెరపాక, భిక్షపతి	గోరంటాల	79037190571	19.44
29.	రవి బాదావత్, తం: వచ్య	వీర్నపల్లి	79037580797	50
30.	భాగ్యలక్ష్మి మారోజు, బ్రహ్మచారి	రాజన్నపేట్	79037628380	19.6
31.	సాలవ్వ మాలోతు, గోప్యానాయక్	మక్త్యానాయక్	79037721071	22.38
32.	లత పెండ్యాల, రాజిరెడి	గొల్లపల్లి	79037771974	28.29
33.	రాజశ్రీ గుగులోత్, భూక్యా బిక్కాన్	రాజన్నపేట్	79037812528	47.06
34.	కళ్యాణి వేముల, నర్సాగౌడ్	గుండారం	79037817220	36.75
35.	లక్ష్మి అందె, ఊషయ్య	గొల్లపల్లి	79037870227	30.74
36.	ఉషశ్రీ, భర్త: సత్యనారాయణ	తిమ్మాపూర్	79037873433	19.4
37.	సోజి, భ: శంకర్ దరవ	రాజన్నపేట్	79038099114	35.5
38.	సౌమ్య రెడ్డి సిహెచ్., మహేందర్‌కుమార్	ఎల్లమ్మగుడి	79038119610	35.68
	బ్రాంచి: గోపాల్‌రావుపేట్, ఫోన్: 8332988022			
39.	పీచు శ్రీపాల్‌రెడ్డి, తం: రామిరెడ్డి	గోపాల్‌రావుపేట్	79036577560	44.7
40.	పీచు రామక్రిష్ణారెడ్డి, తం: రాంరెడ్డి	గోపాల్‌రావుపేట్	79037089469	93.3
	బ్రాంచి: గూడెం, ఫోన్: 9491041837			
41.	కొండె బాల్‌రెడ్డి, తం: అంజిరెడ్డి	బండలింగంపల్లి	79037696917	35
	బ్రాంచి: హుస్నాబాద్, ఫోన్: 9491041839			
42.	ముడావత్ పప్య, రూప్‌సింగ్	గండిపల్లి	79037039597	39.5
43.	జ్యోతి భూక్య, కనకయ్య	సోమాజిగూడ	79037488067	18
44.	ముడావత్ పప్య, రూప్‌సింగ్	మంజ్యానాయక్	79037619546	30.5
	బ్రాంచి: ఇబ్రహీంపట్నం, ఫోన్: 8332988015			
45.	ముద్దం భాగ్య, భ: చిన్న నర్సయ్య	ఇబ్రహీంపట్నం	79036321109	33.12
46.	నేమూరి వనిత, భ: నవీన్	ఇబ్రహీంపట్నం	79036747987	9.95
	బ్రాంచి: జగిత్యాల, ఫోన్: 9491041850			
47.	మహబూబి అబ్దుల్, భ: కరీం	దూదేకులవాడ	79037468131	12.64
48.	శ్రీనివాస్ రాచకొండ, తం: భూమయ్య	కెల్లెడ	79037880225	17.46
49.	జోగినిపల్లి హరిక్రిష్ణ, తం: రామారావు	కెల్లెడ	79038184067	105.95
50.	శ్రీనివాస్ సంగెం, తం: మల్లేశం	విద్యానగర్	79038193661	78.54
	బ్రాంచి: కమలాపూర్, ఫోన్: 8332988041			
51.	చేరాల రమాదేవి, భ: రవీందర్	కమలాపూర్	79036721174	15.6
52.	నరిగె రాజ్‌కుమార్, తం: కొమురయ్య	గూడూర్	79037021284	24
53.	కొండ మొగిలి, తం: కొమురయ్య	కమలాపూర్	79037056669	56.2
54.	బాబు పిడిశెట్టి, తం: రాజమలు	శంభునిపల్లి	79037140847	25.1
55.	గుట్టు భాగ్యలక్ష్మి, శంకరయ్య	వంగపల్లి	79037655110	71.9
56.	పిల్లల రాజు, తం: చంద్రమౌళి	గూడూరు	79037852991	23.85
57.	శ్రీనివాస్ కందుర్ల, తం: లచ్చయ్య	దేశరాజ్‌పల్లి	79037878793	60.15
58.	పిడిశెట్టి రమేశ్, తం: మొగిలి	శంభునిపల్లి	79037950352	33.1
59.	నూనె మహేందర్, తం: ఐలయ్య	కమలాపూర్	79038136691	12.4
	బ్రాంచి: కోహెడ, ఫోన్: 9491041828			
60.	మూల అంజలీదేవి, ప్రభాకర్‌రెడ్డి	తీగలకుంటపల్లి	79037141353	23.3
61.	బద్దం నిర్మల, భర్త: శ్రీనివాసరెడ్డి	వింజపల్లి	79037860300	22.8
	బ్రాంచి: కోతులనడుమ,			
62.	తూర్పాటి అనిల్, తం: శ్రీను	ఎల్కతుర్తి	79035968099	4.3
63.	అల్లం భాగ్యమ్మ, భర్త: మల్లయ్య	ఎల్కతుర్తి	79036318437	37.7
64.	రాజోజు రమాదేవి, భర్త: రమేశ్	ఎల్కతుర్తి	79036382628	4.8
65.	చంద్రమౌళి,	వల్బాపూర్	79036393797	19.5
66.	కల్పన అంబాల	వల్బాపూర్	79036521255	11.6
67.	కంద్రాతి సరిత, సంపత్	ఎల్కతుర్తి	79036600524	62.1
68.	రాజయ్య శనిగరపు, తం: లింగయ్య	ఎల్కతుర్తి	79036694808	3.1
69.	సోనబోయిన కవిత, భ: భిక్షపతి	గోపాల్‌పూర్	79036958002	32.6
70.	ఠాకూర్ సుమలత, భ: రాజేందర్‌సింగ్	దామెర	79037073210	23.7
71.	మేకల రవీందర్, తం: రాజయ్య	సూరారం	79037289811	20.7
72.	షేక్ సకీన భీ, భ: షేక్ పాషామియా	దండేపల్లి	79037584293	13.7
73.	బసబత్తిని రాజరమేశ్, తం: లింగయ్య	కోతులనడుమ	79037728055	83
74.	ఐలుకొమురయ్య కట్కూరి, తం: బక్క కొమురయ్య	దండెపల్లి	79037777546	16.5
75.	మాచర్ల తిరుపతి, తం: దశరథం	దండేపల్లి	79037869450	11.4
76.	కొమ్మిడి రమణారెడ్డి, తం: వెంకటరెడ్డి	ఎల్కతుర్తి	79037976596	45.1
77.	కట్కూరి మల్లయ్య, తం: కొమురయ్య	వల్బాపూర్	79037990725	55.2
78.	పోశాల రవీందర్, తం: రామకిష్టం	కోతులనడుమ	79038020529	67.4
79.	బోయినిపల్లి రజిత, దేవేందర్‌రావు	కోతులనడుమ	79038019172	59.3
80.	రావుల శ్రీకాంత్, తం: కుమారస్వామి	కోతులనడుమ	79038120046	11.11
81.	సుధాకర్‌రావు పోలాటి, తం: కిషన్‌రావు	సూరారం	79038133099	57.9
82.	వెంకటస్వామి నర్లగిరి, తం: మల్లేశం	వీరనారాణపూర్	79038145039	15
83.	వేణుగోపాల్‌రావు బోయినిపల్లి, తం: లింగారావు	గోపాల్‌పూర్	79038152320	18.6
84.	పెద్ది మాధవి, భ: రామక్రిష్ణారెడ్డి	జగన్నాథపూర్	79038160012	18.5
85.	సారయ్య సబ్బు, తం: చంద్రయ్య	బావుపేట్	79038167245	31.1
86.	సత్యనారాయణ బోయినిపల్లి, తం: కనకారావు	గోపాల్‌పూర్	79038189383	30.4
87.	వినయ్‌కుమార్ బత్తిని, తం: శరభయ్య	బావుపేట్	79038197009	45.7
	బ్రాంచి: లక్ష్మీపూర్, ఫోన్: 9491041831			
88.	కారు పోశయ్య, తం: బక్కయ్య	నందిపెల్లి	79036946212	71.7
89.	చిర్ర రాజలింగు, తం: బక్కయ్య	లక్ష్మీపూర్	79037870679	60.9
	బ్రాంచి: లింగన్నపేట్, ఫోన్: 9491041810			
90.	సుద్దాల లక్ష్మి, భ: మహేశ్	గంభీరావుపేట్	79036820685	18.2
91.	మోతె మణెవ్వ, భ: ఎల్లయ్య	లింగన్నపేట్	79036929558	12
92.	చీకోటి దేవవ్వ, భ: బాలమల్లయ్య	గంభీరావుపేట్	79037365555	22.9
93.	ఎడబోయిన ఎల్లరాజు, తం: లింగం	కొల్లమడ్డి	79038102367	8.5
	బ్రాంచి: మల్యాల్, ఫోన్: 9491041878			
94.	బండారి నవ్య, తం: లచ్చన్న	తక్కళ్లపల్లి	79037259194	49.35
	బ్రాంచి: మన్నెగూడెం, ఫోన్: 9491041880			
95.	పల్లి లక్ష్మి, నర్సయ్య,	దేశాయిపేట్	79037234408	23.5
96.	గంగు, తం: పెద్దభూమయ్య	లింగంపేట్	79037675396	44.5
97.	మారు లింగారెడ్డి, తం: పెద్దిరాజం	దేశాయిపేట్	79037715137	23.9
98.	పిడుగు రాధ, భ: రాజారెడ్డి	బొమ్మెన	79037718693	23.1
99.	సొన్న ఎల్లవ్వ, భ: లింగం	మన్నెగూడెం	79037737194	22.4
100.	దుంపాల మనోజ్, తం: స్వామిరెడ్డి	మన్నెగూడెం	79037780752	72
101.	నలువాల వెంకటేశ్, తం: బుచ్చిరాజం	దమ్మపేట్	79037854239	34.48
102.	పాలక రాధ, అశోక	లింగంపేట్	79037856485	31
103.	పానుగంటి సహదేవ్, తం: నర్సయ్య	కోల్వకోట	79037873932	5.8
104.	మారు జనార్ధన్‌రెడ్డి, తం: రాములు	దేశాయిపేట్	79037890142	14.5
105.	ఏనుగు లావణ్య, అంజయ్య	లింగంపేట్	79037915216	40
106.	దుంపాల గంగవ్వ, మోహన్‌రెడ్డి	మన్నెగూడెం	79037947599	35
107.	బండెల దేవక్క, రాజారాం	లింగంపేట్	79037999503	17.5
108.	బొల్లోజు పుష్ప, లింగయ్య	మన్నెగూడెం	79038057935	19.3
109.	జవ్వాజి కళావతి, లచ్చయ్య	లింగంపేట్	79038104126	15.3
110.	కోన్‌రెడ్డి గంగారెడ్డి, తం: సాయబ్	బొమ్మెన	79038117498	27.4
	బ్రాంచి: నేరెళ్ల, ఫోన్: 9491041827			
111.	మర్రిపెల్లి రవీందర్‌రెడ్డి, తం: ఆదిరెడ్డి	గోపులాపూర్	79036522282	31.10
112.	పాల సాంబేష్, తం: దుబ్బయ్య	నేరెళ్ల	79036953478	46.50
113.	పారుమల్ల లక్ష్మి, భ: శంకరయ్య	బుగ్గారం	79036993273	29.30
114.	కడవేని రమేశ్, గంగన్న	బుగ్గారం	79037052406	34.00
115.	లక్కం సంతోష్‌కుమార్, తం: మల్లయ్య	వేల్గొండ	79037211152	22.70
116.	కడవేని మల్లయ్య, తం: భీమయ్య	బుగ్గారం	79037288943	48.10
117.	ఐత రాజయ్య, తం: మల్లయ్య	నేరెళ్ల	79037654831	28.80
118.	కోల అమృతమ్మ, భ: రాజన్న	నేరెళ్ల	79037698109	37.50
119.	ఎంకూస్ రెడ్డి, తం: గంగన్న	తుమ్మెనపల్లి	79038070183	34.00
120.	ఆడెపు రాధ, తం: లక్ష్మీరాజం,	నేరెళ్ల	79038080216	11.20
121.	ఆరె లక్ష్మి, భర్త: రవి	నేరెళ్ల	79038140052	23.70
	బ్రాంచి: రాయికల్, ఫోన్: 9491041876			
122.	శివ గొడిశాల, తం: నగేశ్	ఒడ్డెలింగాపూర్	79036882177	6.06
123.	రుక్కమ్మ భూక్య, భ: భీక్యానాయక్	విస్టాపూర్	79037849717	11.75
	బ్రాంచి: రాంనగర్, ఫోన్: 9491041855			
124.	వట్టె శ్రీనివాస్, తం: మల్లేశ్	తీగలగుట్టపల్లి	79036772027	26.80
125.	తీగల విజయ్ భాస్కర్, తం: లక్ష్మీరాజం	రాంనగర్	79036815847	94.50
126.	నునుగొండ సత్తయ్య, తం: చంద్రయ్య	కమాన్‌పూర్	79036853688	47.00
127.	పెరుక కరుణాకర్, తం: రాయమల్లు	ఆసీఫ్‌నగర్	79037086275	27.00
128.	పెద్ది రమేశ్, తం: లింగయ్య	రాంనగర్	79037232376	35.60
129.	భీర్ల అనిత, తం: భీరయ్య	జ్యోతినగర్	79037928145	37.67
	బ్రాంచి: రేకుర్తి, ఫోన్: 9491041869			
130.	దయాకర్‌రావు భైరినేని, తం: నర్సింగరావు	విద్యానగర్	79037031576	14.50
131.	శ్రీనివాస్ నాంపల్లి, తం: లక్ష్మీనర్సయ్య	సూర్యనగర్	79038195921	49.00
	బ్రాంచి: శనిగరం, ఫోన్: 9491041806			
132.	రాజు బెజ్జంకి, తం: రాజయ్య	శనిగరం	79036413455	14.40
133.	రాజవ్వ బెజ్జంకి, తం: చంద్రయ్య	గుండారెడ్డిపల్లి	79037813757	14.7
134.	సాయిక్రిష్ణ కొట్టె, తం: రాజయ్య,	శనిగరం	79037872407	21.9
	బ్రాంచి: సిరిసిల్ల, ఫోన్: 9491041862			
135.	మోహన్ మేర్గు, తం: గోపాల్	నెహ్రూనగర్, సిరిసిల్ల	79037807969	50.6
	బ్రాంచి: తాండ్రియాల్, ఫోన్: 9491041872			
136.	సుజాత తోకల, నరేశ్	తాండ్రియాల్	79037436562	17.60
137.	వెంకటి ఇజపు, తం: చిన్న వెంకటి	తాండ్రియాల్	79037888292	19.80
	బ్రాంచి: ఎల్లారెడ్డిపేట్, ఫోన్: 8332988053			
138.	శాడ లక్ష్మి, భర్త: నర్సారెడ్డి	వాన్‌పల్లి	79037832894	
139.	మహ్మద్ సర్ఫొద్దీన్, తం: ఖాసీం	దూమాల	79037865717	

1) వేలం పాటలో పాల్గొనువారు ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఓటరు ఐ.డి., ఆధార్, రేషన్ కార్డు) కలిగి ఉండవలెను.

2) వేలంలో పాట గెలిచినవారు మొత్తం సొమ్మును వెంటనే చెల్లించవలయును.

గమనిక: ఖాతాదారు బ్యాంకుకు బకాయిపడిన మొత్తాన్ని ఇతర ఖర్చులతో సహా వేలం తేది ముందుగా చెల్లించి వారి ఆభరణలను పొందవచ్చును.

సం/- అధీకృత అధికారి, రీజనల్ ఆఫీస్, కరీంనగర్

మూడు కిలోల గంజాయి పట్టివేత

చిన్నచిన్న ప్యాకెట్లు చేసి అమ్మకం

- ఒక్కో ప్యాకెట్ ధర రూ.100
- నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు


నిందితుడిని అరెస్ట్ చూపిస్తున్న సీఐ జి.కృష్ణ

కోల్‌సిటీ: జల్సాలకు డబ్బులు సరిపోక పోవడంతో గంజాయిదందాను ఎంచుకున్నాడో యువకుడు. చిన్నచిన్న ప్యాకెట్లలో గంజాయి నింపి ఒక్కో ప్యాకెట్‌ను రూ.100 చొప్పున విక్రయిస్తున్న నిందితుడిని వన్‌టౌన్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని సీఐ జి.కృష్ణ అరెస్ట్ చూపించారు. సీఐ కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లాకేంద్రంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన బందం సిల్వ ఆటోడ్రైవర్. కొంతకాలంగా జల్సాలకు అలవాటుపడ్డాడు. డబ్బులు సరిపోకపోవడంతో గంజాయి విక్రయంపై మళ్లాడు. వరంగల్‌లో రూ.4వేలు వెచ్చించి కిలో గంజాయి తీసుకువచ్చి చిన్నచిన్న ప్యాకెట్లలో నింపి ఒక్కోప్యాకెట్‌ను రూ.100 చొప్పున మంచిర్యాల, గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. ఎప్పటిలాగే వరంగల్ వెళ్లి రూ.12 వేలకు మూడుకిలోల గంజాయి కొన్నాడు. దానిని గోదావరిఖనిలో విక్రయించేందుకు వస్తూ.. గంగానగర్‌లో అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో గోదావరిఖని వన్‌టౌన్ సీఐ జి.కృష్ణ పట్టుకున్నారు. నిందితుడి నుంచి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

ఇద్దరు దొంగలపై పీడీ యాక్ట్


పీడీయాక్ట్ ఉత్తర్వులు అందిస్తున్న పోలీసులు

కరీంనగర్ క్రైం: వ్యవసాయ మోటార్లను చోరీచేస్తూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన సూరం తిరుపతిరెడ్డి(50), దయ్యాల సంపత్(45)పై పీడీ యాక్ట్ అమలు చేస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సూరం తిరుపతిరెడ్డి, దయ్యాల సంపత్ కలిసి జల్సాలకు అలవాటుపడి రైతుల మోటార్లను చోరీ చేస్తున్నారు. ఇప్పటివరకు తిమ్మాపూర్, మానకొండూరు, కేశవపట్నం మండలాల్లో 20 మోటార్లు దొంగిలించారు. వాటిని తక్కువ ధరకు అమ్ముకున్నారు. ఇలాంటి సంఘటనల్లో వీరిపై 16 కేసులు నమోదయ్యాయి. గతనెల వీరిని తిమ్మాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ గ్రామీణ ప్రాంతాల రైతులకు తీవ్ర నష్టం కల్గిస్తుండడంతో వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తున్నామని కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పీడీ యాక్ట్ ఉత్తర్వులను జిల్లా జైలులో ఉన్న తిరుపతిరెడ్డి, సంపత్‌కు జైలు సూపరింటెండెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ సీఐ కరుణాకర్ అందజేశారు. నిందితులను వరంగల్ సెంట్రల్ జైలుకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


నాగరాజు మృతదేహం

వీణవంక(హుజూరాబాద్): మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల నాగరాజు(27) వరంగల్ జిల్లా హన్మకొండలోని కేయూ గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం నాగరాజు హన్మకొండలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో బైక్‌పై వెళ్తుండగా కేయూ సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్‌చౌర్యం కేసులో ఒకరి అరెస్టు

కొత్తపల్లి(కరీంనగర్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన పల్లె శ్రీనివాస్ (36)ను విద్యుత్‌చౌర్యం కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టీఎస్ఎన్‌పీడీసీఎల్/ట్రాన్స్‌కో కరీంనగర్ సర్కిల్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాస్ తెలిపారు. నిందితుడు ఇంటికి మీటరు అమర్చుకోకుండా విద్యుత్‌ను అక్రమంగా వినియోగిస్తుండగా విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి ఎస్సైలు బి.పర్శరాములు, పివి చారి, కానిస్టేబుల్ రాజులు పట్టుకున్నట్లు చెప్పారు.

లైంగికదాడికి పాల్పడిన వ్యక్తికి ఏడేళ్ల జైలు

సిరిసిల్లక్రైం: జిల్లాలోని ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన అల్లెపు రాజుకు ఏడేళ్ల జైలుశిక్ష విధిస్తూ కరీంనగర్ ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి వెంకటలలితవద్మశివజ్యోతి తీర్పు చెప్పారని జిల్లా పోలీసులు తెలిపారు. పెద్దలింగాపూర్ శివారులో 2009లో రాజు ఓ యువతిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. అప్పటి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా.. సిరిసిల్ల సబ్‌కోర్టు ఏడేళ్ల శిక్షను ఖరారు చేసింది. అయితే ఆ తీర్పును సవాలు చేస్తూ రాజు కరీంనగర్ జిల్లాకోర్టును ఆశ్రయించాడు. ఐదేళ్ల అనంతరం విచారణకు వచ్చిన ఈ కేసులో రాజుపై నేరం రుజువుకావడంతో సిరిసిల్ల సబ్‌కోర్టు తీర్పును సమర్థిస్తూ.. కరీంనగర్ ఫ్యామిలీకోర్టు న్యాయమూర్తి శిక్షను ఖరారు చేశారు.

డీజీపీని కలిసిన గల్ఫ్ బాధితులు

- నిజామాబాద్ జిల్లా గల్ఫ్ ఏజెంట్‌పై ఫిర్యాదు
- న్యాయం చేయాలని కోనరావుపేట వాసులమొర


హైదరాబాద్‌లో బాధితులతో మాట్లాడుతున్న బసంత్‌రెడ్డి

సిరిసిల్లరూరల్: జిల్లాకు చెందిన ఐదుగురు గల్ఫ్ బాధితులు రాష్ట్ర డీజీపీ అనురాగ్‌శర్మను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రమీల అనే గల్ఫ్ నకిలీ ఏజెంట్ తమను విదేశాలకు పంపిస్తానని చెప్పి రూ.75వేల చొప్పున తీసుకుందని, తీరా విదేశాలకు పంపకుండా.. డబ్బులు ఇవ్వకుండా వేధిస్తోందని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. జిల్లాలోని కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన వంగపల్లి భూపతి, కిషన్, రావులపల్లి మల్లారెడ్డి, పోగుల గణేష్, గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్‌కు చెందిన చిలివేరి నవీన్ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కల్లెపల్లికి చెందిన గొల్లపల్లి పవన్ డీజీపీని కలిసి పరిస్థితిని వివరించారు. తాము మోసపోయిన విషయాన్ని ఆగస్టు 19న కోనరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి ఇంతవరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని పేర్కొన్నారు. గల్ఫ్ బాధితులకు గల్ఫ్ తెలంగాణ వేల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్కూరి బసంత్‌రెడ్డి అండగా నిలిచారు. డీజీపీని కలిసి గల్ఫ్ ఏజెంట్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని కోరారు.

మెరుగుపెడతామని బంగారం అపహరణ

మత్తుమందు చల్లి చోరీ


బాధితురాలు మణెమ్మ

అల్గునూర్(మానకొండూర్): బంగారానికి మెరుగుపెడతామని వచ్చి మూడు తులాల బంగారం అపహరించుకుపోయిన సంఘటన తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో బుధవారం జరిగింది. ఎల్ఎండీ ఎస్సై కృష్ణారెడ్డి కథనం ప్రకారం.. కొత్తపల్లికి చెందిన ఇనుకొండ మణెమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చారు. బంగారు నగలకు మెరుగుపెడతామని నమ్మించారు. తమ వెంట తెచ్చుకున్న ఓ ఆభరణానికి మెరుగుపెట్టి చూపించారు. దీంతో నమ్మిన మణెమ్మ తన ఒంటిపై ఉన్న చెవుల కమ్మలు, పుస్తెలతాడు తీసి ఇచ్చింది. మెరుగుపెడుతున్నట్లు నటించిన ఇద్దరూ కాసేపటికి మణెమ్మపై మత్తుమద్దు చల్లారు. ఆమె స్పృహ కోల్పోగానే నగలతో ఉడాయించారు. కాసేపటికి తేరుకున్న బాధితురాలు లబోదిబోమంది. చుట్టుపక్కలవారికి విషయం చెప్పగా.. వారు ఎల్ఎండీ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై కృష్ణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలితో మాట్లాడారు. గుర్తుతెలియని వ్యక్తుల గురించి ఆరా తీశారు. మెరుగు పెట్టేందుకు వచ్చినవారు ఆరడుగుల ఎత్తు ఉన్నారని, ద్విచక్రవాహనంపై వచ్చారని బాధితురాలు తెలిపింది. ఒకరు తెలుపురంగు చొక్కా, ఎరుపు రంగు ప్యాంటు, మరో వ్యక్తి నీలిరంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నారని వివరించింది. ఇద్దరూ తెలుగు సరిగా మాట్లాడలేదని చెప్పింది. వివరాలు నమోదు చేసుకున్న ఎస్సై ఆనవాళ్ల ఆధారంగా నిందితుల కోసం గాలింపు చేపట్టారు. తిమ్మాపూర్, నుస్తులాపూర్, కొత్తపల్లిలోని సీసీ కెమెరా పుటేజీలను పరిశీలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికుడి మృతి


నారాయణ మృతదేహం

రామగుండం: చెన్నై నుంచి అహ్మదాబాద్ వైపు వెళ్తున్న నవజీవన్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఓ ప్రయాణికుడు మృతిచెందాడు. జీఆర్పీ ఔట్‌పోస్టు ఇన్‌చార్జి కేదారి కథనం ప్రకారం.. గుజరాత్ రాష్ట్రంలోని వడోదరాకు చెందిన నారాయణ అయ్యార్(50) చెన్నై నుంచి వడోదరాకు నవజీవన్ ఏసీ బోగీలో ప్రయాణిస్తున్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న అతడు బాత్రూమ్‌కు వెళ్లి.. అందులోనే పడిపోయాడు. తోటి ప్రయాణికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం చేరవేశారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో రైలుకు హాల్టింగ్ లేకపోయినా.. రామగుండం రైల్వే మెడికల్ ఆఫీసర్ తోపాటు ఇతర వైద్య సిబ్బందిని ప్లాట్ ఫారంపై సిద్ధంగా ఉంచారు. రైలు ప్లాట్ ఫారంపైకి రాగానే నారాయణ అయ్యార్‌ను వైద్య సేవల నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య చిత్ర, కూతురు ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య

రాయికల్(జగిత్యాల): అనారోగ్యంతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయికల్ మండలం భూపతిపూర్‌లో బుధవారం జరిగింది. ఎస్సై శివకృష్ణ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అమరగొండ గంగరాజం (48) భార్య ఐదేళ్లక్రితం చనిపోయింది. అప్పటి నుంచి ఒంటరిగా జీవిస్తున్నాడు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని చనిపోయాడు. గంగరాజంకు ఓ కుమారుడున్నాడు. మృతుడి తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సారంగాపూర్‌లో వృద్ధుడు..


లస్మయ్య (ఫైల్)

సారంగాపూర్(జగిత్యాల): అనారోగ్యంతో మండలంలోని పోతారం శివారు గణేష్‌పల్లికి చెందిన గొగుల పెద్ద లస్మయ్య (70) ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌హెచ్‌వో బేగ్ కథనం ప్రకారం.. లస్మయ్య కొన్నాళ్లుగా మోకాళ్లు, కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. మందులు వాడినా నయం కాలేదు. దీంతో మంగళవారం క్రిమిసంహారక మందు తాగాడు. కుమారుడు లక్ష్మణ్ గమనించి జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించాడు. అక్కడి వైద్యులు ప్రయత్నించినా ఫలితంలేదు. మృతుడికి నలుగురు కుమారులు, కూతురు సంతానం. మృతుడి భార్య వెంకవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని బేగ్ తెలిపారు.

రూ.2 కోట్లతో వ్యాపారి పరారీ!

- వారం రోజులుగా ఇల్లుకు తాళం
- ఆందోళనలో బాధితులు

జగిత్యాల క్రైం: జిల్లా కేంద్రానికి చెందిన చిట్టీల వ్యాపారి రూ.2 కోట్లతో ఉడాయించాడు. జగిత్యాలలోని పురాణిపేటలో నివాసముంటున్న జిల్లా రాకేశ్ కొత్తబస్టాండ్ ప్రాంతంలో బట్టల షాపు నిర్వహిస్తుంటాడు. వ్యాపారంతోపాటు చిట్టీలు నడుపుతున్నాడు. నమ్మకంగా ఉండడంతో పలువురు అతడివద్ద చిట్టీలు వేశారు. ఈ క్రమంలో వారంరోజులుగా ఇల్లుకు తాళం వేసి ఉంది. అనుమానం వచ్చిన బాధితులు అతని ఫోన్‌కు కాల్‌చేయగా స్విచ్ఛాఫ్ అని వస్తోంది. దీంతో బుధవారం సుమారు 14 మంది బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాకేశ్ గతంలో వాణీనగర్‌లో సొంత ఇల్లు ఉండేది. దానిని విక్రయించి పురాణిపేటలో అద్దెకుంటున్నాడు. ఎస్పీ అనంతశర్మ జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. నిందితుని కుటుంబం సెల్‌నంబర్లతోపాటు వారి వివరాలు సేకరించి నిఘా పెంచాలని పోలీసులను ఆదేశించారు. బాధితులంతా నిందితుల వ్యాపార లావాదేవీలు తదితర వివరాలను అందించాలని కోరారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

గుంటూరు / కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం, గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు – 5 ఖాళీ ఉన్నాం

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాం
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాం
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాం
గురువారం ప్రత్యేక సేవ – తిరుప్పావడ



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి 7 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	05	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	36	750
నందీశ్వర సాధారణ	32	350
రాజేశ్వరపురం ఏసీ	02	750
రాజేశ్వరపురం సాధారణ	08	350
లక్ష్మీగణపతి	29	250
పార్వతీపురం	38	200
శివపురం	48	150
శంకరపురం	55	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	120	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్



Padi-Panta

వానపాములతోనే నేలకు బలం

జగిత్యాలఅగ్రికల్చర్: భూమిలో పుట్టి పెరిగే వానపాములు మనం పంటలు పండించే భూమికి గుండె కాయ వంటివి. చాలామంది రైతులు వానపాములే కదా అని తేలికగా తీసుకుంటారు. రైతులకు వానపాములు చేసే మేలు అంతాఇంతా కాదంటున్నారు వ్యవసాయ శాస్త్రవేత్తలు. వానపాముల చేసే లాభాలపై జగిత్యాల వ్యవసాయ శాఖ ఏడీఏ రాజేశ్వర్ వివరించారు.



రాజేశ్వర్

మట్టి సారవంతం

వానపాములు 24 గంటలు మట్టిని సారవంతం చేస్తాయి. ద్రవాలను స్రవించడం ద్వారా, విసర్జితాల ద్వారా మట్టిని గుల్లబరుస్తాయి. నేల అడుగు నుంచి పోషకాలను పైకి తెచ్చి మొక్కల వేళ్లకు అందిస్తాయి. మట్టిని, ఇసుకను తింటూ భూసారాన్ని పెంచుతాయి. మట్టిని 15 అడుగుల లోతు వరకు వెళ్లి, పైకి తెస్తూ, 15 ఏళ్లపాటు విరామం లేకుండా పని చేస్తూనే ఉంటాయి. మన భూముల్లో 300 రకాల దేశవాళీ భూములున్నాయి. రసాయన ఎరువుల వినియోగంతో కొన్ని వానపాముల రకాల క్షీణించాయి. ఒక జత వానపాములు ఒక ఈతలో 6 నుంచి 8 పిల్లలు పెడతాయి. ప్రతి ఏడాదికి ఒకటి నుంచి ఆరుసార్లు పిల్లలు కంటాయి.

80 టన్నుల మట్టి..

ఒక దేశవాళీ వానపాము ఏడాదికి 400 గ్రాముల పొడి మట్టిని తింటుంది. ప్రతి చదరపు మీటర్‌కు 200 వానపాములు ఉంటాయనుకుంటే.. రెండున్నర ఎకరాల పొలంలో ఏడాదికి 80 టన్నుల మట్టిని తింటాయి. మట్టితోపాటు ఇసుక, ముడి రాళ్లు, సున్నం రాళ్లను కూడా తింటాయి. ఒక చదరపు అడుగు నేలలో వానపాములు ఏడాదిలో కనీసం 3 కిలోల 600 గ్రాముల మట్టిని తిని విసర్జిస్తుంటాయి. వానపాములు మట్టిలో పైకి కిందికి తిరుగుతూ విసర్జితాలను ఎక్కడికక్కడే వదలడంతో.. భూమి గుల్లబారి ఉండి నీటిని, గాలిని నిరంతరం నింపుకుంటూ, సారవంతంగా తయారవుతుంది.



భూమిలో ఉండే వానపాములు

టన్నులకొద్దీ ఎరువు

వానపాముల విసర్జితాల్లో ఐదు రెట్ల ఎక్కువ నత్రజని, ఏడు రేట్ల ఎక్కువ పాస్ఫేట్, 11 రేట్ల ఎక్కువ పొటాష్, రెండు రెట్ల ఎక్కవ కాల్షియం, 4 రేట్ల ఎక్కువ మెగ్నీషియం ఉంటుంది. దీనికితోడు వానపాముల విసర్జితాల్లో సేంద్రియ పదార్థాన్ని కుళ్లబెట్టే బాక్టీరియా 13 రేట్లు ఎక్కువగా ఉండడమే కాకుండా, వ్యాధికారక క్రిములను నశింపజేసే సూక్ష్మజీవులు కూడా ఉంటాయి. వానపాము ఎంత బరువు ఉంటుందో, అదేస్థాయిలో విసర్జితాలను ప్రతిరోజు విడుస్తుంటుంది. ఎండిన స్థానిక వానపాము దేహంలో 72 శాతం ప్రోటీన్లుంటాయి. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఆహార కొరత వచ్చినప్పుడు జపాన్ ప్రభుత్వం స్థానిక నేలల్లోని వానపాములను ఆహారంగా తినమని ప్రజలకు సూచించింది. వానపాము చనిపోయిన తర్వాత, అది మట్టిలో కలిసిపోయినా.. 10 మిల్లీ గ్రాముల నైట్రేట్ అందుబాటులోకి వస్తుంది.

రైతుల అశ్రద్ధ

వానపాములను ఎక్కడినుంచో తీసుకొచ్చి వేయనవసరం లేదు. స్వతహాగా భూమిలోనే ఉంటాయి. వాటిని కాపాడడమే రైతులు చేయాల్సిన పని. కాని, వానపాములను పక్కన పెట్టి రైతులు ఒక్కరిని చూసి ఇంకొకరు బస్తాలకొద్దీ రసాయన ఎరువులను పొలాల్లో గుమ్మరిస్తున్నారు. దీంతో వ్యవసాయ యోగ్యమైన భూములు ఎందుకు పనికి రాకుండా చౌడు నేలలుగా మారి పంటలు పండని పరిస్థితి ఏర్పడింది. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని పలుచోట్ల సమావేశాలు నిర్వహిస్తున్నా.. రైతులు పెద్దసంఖ్యలో రావడం లేదు. వ్యవసాయ, ఉద్యాన శాఖ ద్వారా వర్మి కంపోస్టు తయారు చేసేందుకు షీట్లు ఇచ్చిన వాటిని ఎడ్లబండ్లపై బోరాలుగా ఉపయోగిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..
జగిత్యాల : 97053 46639
జగిత్యాల రూరల్ : 96034 62574
జగిత్యాలజోన్/అగ్రికల్చర్ : 97053 46640
జగిత్యాలటౌన్ : 96767 63659
సారంగాపూర్ : 94901 83613
రాయికల్ : 94400 78781
మేడిపల్లి : 97053 46649
బీర్‌పూర్ : 81795 58285

స్టేడియంలో బురద



జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల మినీస్టేడియం చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారింది. భారీ వాహనాలు వెళ్లడంతో బురదగా మారుతోంది. క్రీడాకారులకు ఇబ్బందికరంగా మారింది. స్టేడియంకు మరమ్మతులు చేయించాలి. -శ్రీకాంత్, జగిత్యాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639

వృథాగా రక్షిత మంచినీటి పథకం

రూ.6 కోట్ల వ్యయంతో నిర్మాణం

- గ్రామాలకు అందని చుక్కనీరు
- అధికారుల నిర్లక్ష్యం

జగిత్యాలరూరల్: గ్రామీణప్రాంత ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా చేయాలనే లక్ష్యంతో మండలంలోని పొలాస తేళ్లగుట్ట ప్రాంతంలో 40 గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఆర్‌డబ్ల్యూఎస్ (ప్రాజెక్ట్) పథకం కింద రూ.6 కోట్ల వ్యయంతో పొలాస గ్రామంలోని ఎల్లమ్మ చెరువు సమీపాన ఫిల్టర్‌బెడ్ నిర్మాణంతో పాటు, మొదటి విడత 12 గ్రామాలకు పైప్‌లైన్ నిర్మాణంతో పాటు పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేసేందుకు అప్పటి రోడ్లు, భవనాల శాఖ మంత్రి, ప్రస్తుత మాజీమంత్రి జీవన్‌రెడ్డి 22.02.2009లో రక్షిత మంచినీటి సరఫరా చేసేందుకు ఫిల్టర్‌బెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. దీంతో మొదటి విడత మండలంలోని పొలాస, అనంతారం, తిప్పన్నపేట, గుల్లపేట, తక్కళ్లపల్లి, కల్లెడ, హబ్సీపూర్, సోమన్‌పల్లి, లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, గుట్రాజ్‌పల్లి 12 గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించి ఫిల్టర్‌బెడ్ నిర్మించారు. కానీ పనులు మాత్రం వందశాతం పూర్తయినా రక్షిత మంచినీటి పథకం ప్రారంభించారు. దీంతో నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు. చాలా గ్రామాలకు పైప్‌లైన్ నిర్మాణం కూడా పూర్తిచేసి ప్రారంభించి 12 గ్రామాల ప్రజలకు తాగునీటి సరఫరా చేయాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యంతో ఈ పథకం వృథాగా పడి ఉంది. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం చుక్కనీరు సరఫరా చేయకుండానే 14వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామాలకు విడుదలైన నిధుల నుంచి నిర్వహణ పేరున లక్షలాది రూపాయలు వసూలు చేశారు. కానీ ఏ గ్రామానికీ చుక్కనీరు కూడా ఇప్పటి వరకు సరఫరా కాలేదు.



పొలాస గ్రామంలోని ఫిల్టర్‌బెడ్

నీటి సరఫరా వద్దంటున్నారు

పొలాస రక్షిత మంచినీటి పథకం నిర్మాణ పనులు పూర్తయిన మాట వాస్తవమే. కానీ నీటి సరఫరా సర్పంచులు వద్దంటున్నారు. దీంతో గ్రామాలకు నీటి సరఫరా చేయడం లేదు.

-రాంచంద్రం, ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి

న్యూస్ బాక్స్

యోగా శిక్షణ తరగతులు ప్రారంభం

జగిత్యాలరూరల్: మండలంలోని మోరపల్లి గ్రామంలో ఐదు రోజుల పాటు భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా యోగా ప్రచారక్ కస్తూరి రాజన్న యోగా విన్యాసాలు విద్యార్థులకు నేర్పించారు. యోగా వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి రెడ్డి మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసి దొంగ సునీత పాల్గొన్నారు.

రైతు సదస్సును విజయవంతం చేయండి

మేడిపల్లి: ఈనెల 24న మెట్‌పల్లిలో జరిగే రైతు సమావేశాన్ని విజయవంతం చేయాలని టీఆర్‌ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుధవేని గంగాధర్‌గౌడ్ కోరారు. నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొంటారని మండల రైతులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సారంగాపూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా వేణుమాధవ్

సారంగాపూర్: మండల ఇన్‌చార్జిగా ఎంపీడీవోగా వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో పుల్లయ్య కుమారుడి వివాహ వేడుకల్లో భాగంగా ఎంపీడీవో పుల్లయ్య సెలవులో వెళ్లడంతో, మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వేణుమాధవ్‌కు తాత్కాలికంగా సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు.

అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు తనిఖీ

జగిత్యాల: జగిత్యాలలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను శుభ్రంగా ఉంచాలని, సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలున్నా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ ఉన్నారు.

ప్రవాసాంధ్రుడికి కలెక్టర్ సన్మానం

జగిత్యాలజోన్: గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న దుబాయ్‌లో ఉంటున్న ప్రవాసాంధ్రుడు నక్క ఇంద్రయ్య అలియాస్ జాన్‌ను కలెక్టర్ శరత్ బుధవారం గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. పొలేరుగా పని చేసి కష్టపడి పైకి వచ్చిన ఇంద్రయ్య వేంకటేశ్వర దేవాలయ ప్రధాన ద్వారంతో పాటు, అనాథ పిల్లలకు ఉచిత విద్యాభ్యాసం కల్పించాడు, పలు అనాథ ఆశ్రమాలకు లక్షల విరాళంగా అందజేశాడు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేశాడు. ఇంద్రయ్య గురించి గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ అభినందిస్తూ ఆయనను చూసి, విదేశాల్లో ఉన్న మిగతావారు కూడా వారి వారి గ్రామాలకు చేతనైనంత సహాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల సరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇంద్రయ్యను సన్మానిస్తున్న కలెక్టర్

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

రాయికల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని ఒడ్డెలింగాపూర్, దావన్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి నాణ్యతగా వండాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ఎంఈవో శ్యామ్‌సుందరాచారి ఉన్నారు.



ఒడ్డెలింగాపూర్‌లో విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న డీఈవో

నవోదయకు ఎంపిక

జగిత్యాల: జగిత్యాల పట్టణంలోని జ్యోతి ఐఐటీ అకాడమికి చెందిన 6వ తరగతి విద్యార్థి జ్ఞానేశ్ నవోదయకు ఎంపికయ్యాడు. ఫిబ్రవరిలో జరిగిన అర్హత పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి సీటు సాధించాడు. ఈ సందర్భంగా జ్యోతి పాఠశాల డైరెక్టర్ హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, రజితరావు అభినందించారు.

లోకల్ వాయిస్

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి



జగిత్యాల జిల్లా కేంద్రానికి అక్రమంగా రవాణా అవుతున్న ఇసుకను రెవెన్యూ, మైనింగ్, పోలీసులు గట్టి నిఘా పెట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలి. ఇసుక తవ్వకాలతో భూగర్భజలాలు అడుగంటి నీటి నిలువలు తగ్గుతున్నాయి. అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఎన్నమనేని శ్రీనివాస్‌రావు, జగిత్యాల

పిచ్చికుక్కల బెడద తగ్గించాలి



గ్రామాల్లో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో పశువులతో పాటు మనుషులపై దాడులు చేసిన సంఘటనలున్నాయి. గ్రామాల్లో దళ వారీగా పిచ్చికుక్కలను వధించి ప్రజలకు, పశువులకు రక్షణ కల్పించాలి. కల్యాణమండపాల సమీపంలో ఆహార పదార్థాలు బయట పడేయకుండా చర్యలు చేపట్టాలి.

-ధర్మరాజు, రఘురాములకోట

ముగిసిన కబడ్డీ, నెట్‌బాల్ పోటీలు

కబడ్డీ బాలికల విజేతలు
ప్రథమ టీఎస్‌డబ్ల్యూఆర్‌జెసీ చింతకుంట
ద్వితీయ సహస్రా జూనియర్ కళాశాల,కరీంనగర్
కబడ్డీ బాలుర విజేతలు
ప్రథమ ప్రభుత్వ పాఠశాల జమ్మికుంట
ద్వితీయ టీఎస్ మోడల్ స్కూల్ సైదాపూర్


ట్రోఫీ అందుకుంటున్న బాలుర కబడ్డీ విజేత జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కళాశాలల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 19 కబడ్డీ, నెట్‌బాల్ పోటీలు ముగిశాయి. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి పలుజట్లు హాజరయ్యాయి. విజేతలకు ట్రోఫీలు అందించారు. బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె.రవీందర్, జిల్లా కళాశాలల క్రీడాసమాఖ్య కార్యదర్శి ఇ.నాగేశ్వర్‌రావు, పీడీలు పాల్గొన్నారు.

‘ఈ-ములాఖత్’ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్


మాట్లాడుతున్న జైలు సూపరింటెండెండ్ శివకుమార్‌గౌడ్

కరీంనగర్‌క్రైం: రాష్ట్ర ప్రభుత్వం, జైళ్లశాఖ సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఈ ములాఖత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా జైలు ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జైళ్లశాఖ ములాఖాత్‌లకు వచ్చే వారికోసం ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఈ ములాఖాత్ ప్రవేశపెట్టిందని, దీనిని గతనెల నుంచే అమలు చేస్తున్నామని తెలిపారు. ఖైదీలు వారి బంధువులు అవగాహన పెంచుకుంటే సమయం ఆదాతోపాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖైదీలతో ములా ఖాత్ అయ్యే అవకాశం ఉందన్నారు. ఈప్రిసన్స్.నిక్.ఇన్ సైట్‌లోకి వెళ్లి ములాఖాత్‌కు వచ్చే వారి సమాచారం నమోదు చేయడంతోపాటు ఏ ఖైదీని కలుస్తున్నారు, సమయం, తేదీ తదితర అంశాలు ఇవ్వాలని తెలిపారు. దీని ఆధారంగా ములాఖత్ సమయం, తేదీ రెండు కూడా నిర్ధారణ అవుతాయని తెలిపారు. ఈ ప్రింట్ పేపర్ తీసుకుని వస్తే ఖైదీని కలిసి వెళ్లవచ్చని తెలిపారు.

మండలాలవారీగా డిస్ట్రిబ్యూటర్ల నియామకం

మై నేషన్ నినాదంలో భాగంగా జైలు ఉత్పత్తులు అమ్మకాలు చేయడానికి మండలవారీగా డిస్ట్రిబ్యూటర్లను నియమించడానికి జైళ్లశాఖ నిర్ణయించిందని, కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అనుమతి ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలోని జైళ్లలో ఉత్పత్తి అవుతున్న పలు వస్తువులు అందిస్తామని తెలిపారు. ఖైదీలకు సైకాలజీ తరగతులు బోధించేందుకు లెక్చరర్‌ను నియమించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సైకాలజీలో పీజీ చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా జైలుశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంక్‌ద్వారా ప్రతీరోజు రూ.40 వేలకు పైగా ఆదాయం వస్తోందని, దీనిని మరింత పెంచడానికి పలు పథకాలు అమలుచేస్తామన్నారు. విద్యా దానంలో ఇప్పటికే సుమారు 300 మంది ఖైదీలను అక్షరాస్యులుగా మార్చామని తెలిపారు. న్యాక్ ఆధ్వర్యంలో జిల్లా జైలులో ప్లంబింగ్ కోర్సు ప్రారంభించారని దీనిలో ప్రతీ బ్యాచ్‌లో 25 మంది చొప్పున 3 నెలలపాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందిస్తామని వీటితోపాటు మున్ముందు మరిన్ని కోర్సులు ప్రారంభించడానికి న్యాక్ ముందుకు వచ్చిందని తెలిపారు. ఉన్నతి కార్యక్రమంలో తాజాగా మూడోబ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకుందని ఇప్పటి వరకూ మూడు బ్యాచ్‌ల్లో 90 మంది శిక్షణ పొందారని తెలిపారు. తరచూ నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి ఉపాధి శిక్షణ ఇస్తున్నామని ఇప్పటివరకూ ఇక్కడ శిక్షణ పొందిన ఏ ఖైదీ తిరిగి నేరాలు చేయలేదన్నారు.

ఖైదీలకు ప్రధానమంత్రి బీమా యోజన

వారంరోజులపాటు జిల్లా జైలులో రిమాండ్‌గా ఉండే ప్రతీ ఖైదీకి ప్రధానమంత్రి బీమా యోజన పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. వారికి బ్యాంక్ అకౌంట్లు తెరిపించి ఈ పథకంలో చేర్చి బీమా అందిస్తున్నామన్నారు. దీంతో ఖైదీలకు బీమా యోజన లబ్ధి చేకూరుతుందన్నారు.

నర్సరీ ఏర్పాటు..

జైలులో నర్సరీ ఏర్పాటు చేస్తున్నామని త్వరలో మొక్కలు పెంపకం చేపడతామని ప్రాంగణంలో అమ్మకాలు చేస్తామని శివకుమార్ తెలిపారు. అన్ని రకాల పండ్ల, పూల మొక్కలు అందుబాటులో ఉంచుతామన్నారు. కొత్తపల్లిలో మరో పెట్రోల్‌బంక్ లీజుకు తీసుకుంటున్నామని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

ప్రీ-క్వార్టర్ ఫైనల్‌కు క్యారమ్స్ పోటీలు

- ఎన్టీపీసీ పీటీఎస్‌లో మూడోరోజు రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు


క్యారమ్స్ ఆడుతున్న మహిళా క్రీడాకారులు

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లో తెలంగాణ సీనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారమ్ చాంపియన్‌షిప్-2017 పోటీలు మూడో రోజు బుధవారం ప్రీ-క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి. జ్యోతిక రిక్రియేషన్ క్లబ్‌లో మూడోరోజు ఇద్దరు క్రీడాకారులు బ్లాక్ స్లామ్ చేశారు. మెన్స్ సింగిల్స్ నాలుగోరౌండ్, మెన్స్ సింగిల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్, మెన్స్ డబుల్స్ మూడోరౌండ్, మెన్స్ డబుల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్, మహిళా సింగిల్స్ మొదటి, రెండోరౌండ్, వెటరన్ సింగిల్స్ రెండోరౌండ్ పోటీలు జరిగాయి. రాజశేఖర్‌పై ఎస్.రమేశ్, ముజఫర్‌పై హకీంలు బ్లాక్‌స్లామ్ చేసినట్లు హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

విజేతల వివరాలు

మెన్స్ సింగిల్స్ నాలుగో రౌండ్
ముజఫర్‌పై హకీం, మధుకర్‌పై మహేశ్‌కుమార్, మల్లేశ్‌పై జహీర్ అహ్మద్, ఉదయ్‌కుమార్‌పై జాఫర్, విజయ్‌పై సూర్యప్రకాశ్, మురళీకృష్ణపై జయకుమార్, శేఖర్‌పై నవీన్, రాముపై అహ్మద్, రాజశేఖర్‌పై రమేశ్, మొమిజోద్దీన్‌పై కె.శ్రీనివాస్, నరేశ్‌పై వసీం, నాయుడుపై సాహిల్, జాన్సన్‌పై కృష్ణ, మనోహర్ రావుపై సాహ్రూఖాన్, నాయర్‌పై ఎస్.కే.మహ్మద్.

మెన్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్ విజేతలు

మహేశ్‌కుమార్‌పై హకీం, జాఫర్‌పై జమీర్ అహ్మద్, జయకుమార్‌పై సూర్యప్రకాశ్, కళ్యాణ్‌పై నవీన్, రమేశ్‌పై అహ్మద్, వసీంపై కె.శ్రీనివాస్, సాహిల్‌పై కృష్ణ, షారూఖ్‌ఖాన్‌పై ఎస్.కే.మహ్మద్.

మెన్స్ డబుల్స్ మూడోరౌండ్

మహబూబ్‌ఖాన్, గోపాల్‌పై నందుకుమార్, నరేశ్, నాయర్, రాముపై నవీన్, లలిత్ స్వామి, మల్లేశ్, అంజిపై నాయుడు, సూర్యప్రకాశ్, కృష్ణయ్య, విష్ణురావుపై మహేశ్, డి.మహేశ్, వినోద్‌కుమార్, మనోహర్‌పై జాఫర్, వసీం, సంపత్, మధుకర్‌పై కృష్ణ, జయప్రసాద్, జహీర్ అహ్మద్, వెంకటేశ్‌పై అబ్దుల్, సయ్యద్ మోహిజ్, ఇమ్రాన్, పోచన్నపై కె.శ్రీనివాస్, జయకుమార్.

మెన్స్ డబుల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్

నర్సయ్య, దేవేందర్‌పై అహ్మద్, మహ్మద్, మనోజ్‌కుమార్, నరేశ్‌పై సాహిల్, సూరజ్, రఫీ, సత్యంబాబుపై నవీన్, లలిత్ స్వామి, విజయ్, సృజన్‌పై హకీం, షాహ్రూఖాన్, మహేశ్, పి.మహేశ్‌పై నాయుడు, సూర్యప్రకాశ్, కృష్ణ, జయప్రసాద్‌పై అబ్దుల్లా, మోహిజ్.

మహిళా సింగిల్స్ మొదటి రౌండ్

ఆమనిపై ఉషారాణి, ప్రియాంకపై స్వాతి, మల్లికపై సౌమ్య, అశ్వనిపై సునిత.

మహిళా సింగిల్స్ రెండోరౌండ్

స్వాతిపై తిరుమల, మౌనికపై అష్రఫ్‌ఉన్నిసా, జయశ్రీపై పద్మజ.

వెటరన్ సింగిల్స్ రెండోరౌండ్..

రాజేంద్రన్‌పై ఎం.వి.రావు, యాదగిరిపై ప్రసాద్, ఖలీల్‌పై రవిశంకర్, ఖలీంపై శ్రీరాములు, స్వామిపై శ్రీనివాసరావు, పూర్ణానందంపై సీతారాం, నారాయణపై సాబిర్అలీ, సత్యనారాయణపై సుబ్రమణ్యం, రాజయ్యపై గిరిధర్, భాస్కర్‌పై రాజులు గెలుపొందినట్లు హైదరాబాద్ క్యారమ్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. గురువారం రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీల ఫైనల్స్‌తోపాటు బహుమతి ప్రదానం జరగనున్నట్లు జ్యోతిక క్లబ్ కార్యదర్శి యం.నర్సయ్య, సమ్మిరెడ్డి,రాజేందర్ తెలిపారు.

ప్రాజెక్టులను అడ్డుకుంటే పుట్టగతులుండవు

- పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్

జగిత్యాల: కాళేశ్వరం ప్రాజెక్ట్ రైతులకు ఎంతో మేలని, ఇది జీవనధార అని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ అన్నారు. జగిత్యాలకు వచ్చిన ఆయన టీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేందుకే ప్రయత్నిస్తున్నారని, వారికి పుట్టగతులుండవన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంలో పర్యావరణ అనుమతులకోసం అభిప్రాయ సేకరణ చేపడితే అభిప్రాయాలు చెప్పాలే గానీ అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. సీఎం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా ఎస్సారెస్పీకి పునర్జీవం తీసుకువచ్చారని, ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో నీరు నింపేలా రూ.2 వేల కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్‌తో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పాలమూరు జిల్లా ప్రజలకు నీరందించాలనే ఉద్దేశంతో ప్రాజెక్టులు చేపడుతుంటే వాటిపై సైతం కేసులు వేశారన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి ఇప్పటికైనా అసత్యపు ఆరోపణలు మానుకోవాలన్నారు. సీఎం చేపట్టే పనులతోనే ప్రతీ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ గెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, ధర్మపురి పీఏసీఎస్ చైర్మన్ బాదినేని రాజేందర్ పాల్గొన్నారు.


కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.

> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.





ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..


గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్‌ఏ మాత్రలు, టీటీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.

- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీవీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.


వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా ?

- నమోదైన వ్యాపారులు : 1,95,411
- ఇంకా మారాల్సింది: 5, 639
- అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
- చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411

ప్రయోజనం



మున్సిపాలిటీలో నమోదు

- నూతన దంపతులకు వెసులుబాటు
- అవగాహన లేక నమోదు కాని వివాహ రిజిస్ట్రేషన్‌లు



జగిత్యాల: వివాహ బంధాన్ని ప్రభుత్వపరంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలుంటాయి.వివాహం జరిగిన వెంటనే దంపతులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే చట్టపరమైన హక్కులు వర్తించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది. ప్రజలకు మున్సిపాలిటిల్లో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకుంటారని అవగాహన లేదు. పెళ్లి అయిన ప్రతి జంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూములు రిజిస్ట్రేషన్లు, ముటేషన్లు తదితర పనులపై బిజీగా ఉండటంతో నూతన దంపతులకు రోజుల తరబడి తిరగాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఈ ఇబ్బందులను గమనించి గతంలోనే మున్సిపాలిటీల్లోనూ వివాహ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అనుమతించింది. వివాహ నమోదు ప్రక్రియను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మున్సిపాలిటీలకు వివాహ నమోదు బాధ్యతలను అప్పగించింది. దీనిపై పెద్దగా ప్రచారం లేకపోవడంతో వివాహాల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన దంపతులే లేరు. కానీ బల్దియా పరిధిలోకి వచ్చిన వారు మాత్రమే దీనికి అర్హులు. మున్సిపాలిటీల్లో వివాహం అయిన సంవత్సరంలోపు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం ఉంటుంది. 21 రోజుల్లో దరఖాస్తులు చేసుకుంటే ఉచితంగానే ప్రక్రియ పూర్తి చేస్తారు. లేనిచో అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

కావాల్సిన ధ్రువపత్రాలు

- ఎసెస్సీ మెమో, ఆధార్‌కార్డు, దంపతుల పెళ్లిఫొటోలు, పెళ్లిపత్రిక, ముగ్గురు సాక్షులు కావాల్సి ఉంటుంది.
- ఎసెస్సీ మెమో, ఆధార్‌కార్డులపై గెజిటెడ్ అటాచ్డ్ చేయించాల్సి ఉంటుంది.

ప్రయోజనాలు

- రిజిస్ట్రేషన్ నమోదుతో చట్టపరమైన హక్కులు వర్తించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది.
- స్త్రీలకు వివాహ సంబంధమైన పూర్తి భద్రత ఏర్పడుతుంది.
- రిజిస్ట్రేషన్ చేయించుకుని ధ్రువపత్రాలు పొందిన భార్యభర్తలకే విదేశాలకు అనుమతిస్తారు.
- న్యాయసంబంధమైన విషయంలో వీటి ద్వారా స్త్రీలు తమకు రావాల్సిన ప్రయోజనాలు పొందవచ్చు.

మున్సిపాలిటీల్లో నమోదు చేసుకోవచ్చు



వివాహ రిజిస్ట్రేషన్ నమోదును మున్సిపాలిటీల్లోనూ చేయించుకోవచ్చు. కానీ బాల్దియా పరిధిలోకి వచ్చే దంపతులకు మాత్రమే. ప్రభుత్వం గతంలోనే అవకాశం కల్పించింది. కానీ ఎక్కువ శాతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే చేసుకుంటున్నారు. బల్దియాలో కూడ చేసుకోవచ్చు.

– సంపత్‌కుమార్,
మున్సిపల్ కమిషనర్



ప్రాణ పిచి

ఓవైపు పంటను ఆశించిన పురుగులు.. మరోవైపు దిగుబడి దిగులు.. ఈ నేపథ్యంలో ఏ రైతైనా పంటను కాపాడుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతాడు. ఈక్రమంలో పురుగు మందుల పిచికారికి పూనుకుంటాడు. అయితే ఇక్కడే అసలు విషయాన్ని మరిచిపోతున్నాడు రైతన్న. పురుగు మందులో ఉండే రసాయనాలను లెక్క చేయకుండా.. ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకుండా పంటలపై పిచికారి చేస్తున్నాడు. ఈ సమయంలో ఆ రసాయనాలను పీల్చుకొని అనారోగ్యం బారిన పడుతూ మృత్యువాత పడుతుండడం విచారకరం. ఈ నిర్లక్ష్యం కారణంగా మృతుడి కుటుంబసభ్యులు దిక్కు లేని వారవుతున్నారు. పిచికారి చేస్తున్నప్పుడు కచ్చితంగా గ్లౌజ్‌లు, శరీరం కనబడకుండా దుస్తులు ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు. అన్నదాతలు తస్మాత్ జాగ్రత్త..

జగిత్యాలఅగ్రికల్చర్: వ్యవసాయ శాస్త్రవేత్తలు అధిక దిగుబడినిచ్చే రకాలను రూపొందిస్తుండగా.. పంటలపై ఆశించే చీడపీడల నుంచి రక్షణ పొందేందుకు రైతులు క్రిమిసంహారక మందులను వాడడం పరిపాటిగా మారింది. ఆయా పంటలకు జరిగే నష్టంలో దాదాపు 20–25 శాతం నష్టం చీడపీడల వల్లే కలుగుతున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పురుగు మందులు ఆయా పంటలపై పిచికారి చేయడంలో రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో అక్కడికక్కడే మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నెల వ్యవధిలో నలుగురు అన్నదాతలు చనిపోయారు.

అవసరమైతేనే పురుగు మందులు

రైతులకు పురుగు మందుల వాడకంపై పెద్దగా అవగాహన ఉండడం లేదు. గ్రామాల్లోని ఫర్టిలైజర్ డీలర్లు, పురుగు మందుల వ్యాపారులు చెప్పే మందులనే పిచికారి చేస్తున్నారు. ఒక్కో కంపెనీ తయారు చేసే మందు ప్రభావం ఒక్కో రకంగా ఉంటుంది. అది పిచికారి చేసే మనిషిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏ పురుగుకు ఏ మందు కొట్టారో రైతులకే తెలియని పరిస్థితి నెలకొంది. మందును పంటలపై పిచికారి చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా రైతులకు తెలియడం లేదు. కొన్ని పిచికారి చేసే రసాయన మందులు ఘాటైన వాసన కలిగి ఉంటే, కొన్ని మందులు తేలికగా ఉంటాయి. రైతులు ఇవేమి పట్టించుకోకుండా, ఇష్టం వచ్చినట్లు మందును పిచికారి చేస్తూ ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు.



పిచికారి చేసేప్పుడు జాగ్రత్త

రసాయన మందు ప్రభావం పిచికారి చేసే వ్యక్తిపై లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. చాలామంది పిచికారి చేసేప్పుడు బీడీలు, సిగరెట్లు తాగడం, పాన్ పరాగ్, గుట్కా నమలడం వంటివి చేస్తుంటారు. భోజనం వేళ అయితే సబ్బుతో కడుక్కోకుండానే అన్నం తింటుంటారు. దీంతో మందు ప్రభావం మనకు తెలియకుండానే వివిధ రూపాల్లో మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. మనిషి నాడీ, శ్వాస వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీనికితోడు పిచికారి చేసేప్పుడు గాలి ఏ వైపు నుంచి వీస్తుందో గమనించక పిచికారి చేస్తుంటారు. పిచికారి చేసే మందు ముక్కు ద్వారా శరీరంలోకి వెళ్తుంది. దీంతో వాంతులు కావడం, తల తింపడం, శరీరమంతా చెమటలు పట్టడం జరుగుతుంది. రసాయన మందు పిచికారి చేసేప్పుడు తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు వేసుకోవాలి. పిచికారి చేసే స్ప్రేయర్‌కు లీకేజీలు లేకుండా చూసుకోవాలి. పిచికారి చేసే సమయంలో గాలి ప్రభావంతో కళ్లలో మందు పడకుండా కళ్లాద్దాలు కూడా పెట్టుకోవాలి. శరీరంపై రసాయన మందు పడకుండా లూజు దుస్తులు ధరించాలి. పిచికారి పూర్తయిన తర్వాత తలపైభాగం నుంచి స్నానం చేయాలి. పిచికారి చేసే వ్యక్తికి ఏమైనా గాయాలై ఉంటే, ఆ గాయాలు కనబడకుండా ప్లాస్టర్ వేసుకోవాలి. లేదంటే తొందరగా రసాయన ప్రభావం ఆ పుండ్లపై పడుతుంది. పిచికారి చేసిన సమయంలో అనారోగ్యం కలిగితే, వెంటనే సమీపంలోని వైద్యుడి వద్దకు తీసుకెళ్లాలి. వైద్యుడికి మందు ప్రభావం తెలిసేందుకు, పిచికారి చేసిన మందును కూడా డాక్టర్‌కు చూపించాలి.



‘జమ్మికుంట మండలం కోరపల్లి పరిధిలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన బౌతు యాదగిరి(41) ఆదివారం తన పత్తి చేనులో పురుగుల మందు పిచికారి చేశాడు. ఇంటికి వచ్చి నీళ్లు తాగాడు. కొంతసేపటికి వాంతులు చేసుకుని అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబసభ్యులు హుటాహుటిన ఆటోలో ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలో మరణించాడు.’

...ం తీస్తున్న ...చికారి

- ☛ పంటను కాపాడుకుందామని పురుగు మందు పిచికారి చేస్తున్న రైతులు
- ☛ కనీస జాగ్రత్త చర్యలు తీసుకోని వైనం
- ☛ ఉమ్మడి జిల్లాలో 30 రోజుల్లో నలుగురి మృత్యువాత

పురుగు మందులు ఎప్పుడు వాడాలంటే..



చాలామంది రైతులకు పురుగు మందులు ఎప్పుడు పిచికారి చేయాలో తెలియడం లేదు. పంట పొలాల్లో ఏమాత్రం పురుగు కనిపించినా వెంటనే పురుగు మందులను పిచికారి చేయడం చాలామంది రైతులకు అలవాటుగా మారింది. దీనివల్ల రైతుకు శ్రమతోపాటు ఆర్థికంగా కూడా నష్టం కలుగుతుంది. ముందుగా మనం సాగు చేసిన పంటను ప్రతి రెండు, మూడు రోజులకోసారి పరిశీలించాలి. పంటకు ఏ పురుగు వల్ల ఎలాంటి నష్టం జరుగుతుందనే దానిపై అవగాహన కలిగి ఉండాలి. పంటలకు చీడపీడలు ఆశించినప్పుడు రైతులు తమకు తోచిన లేదా తోటి రైతులు చెప్పిన పురుగు మందులను వాడడం పరిపాటిగా మారింది. పురుగు మందులను పదేపదే వాడుతుండడంతో వాతావరణ కాలుష్యంతోపాటు తినే ఆహార పదార్థాలు పురుగు మందుల అవశేషాలతో కలుషితమవుతున్నాయన్న విషయం గ్రహించడం లేదు. రైతులు చీడపీడలు సోకిన మొక్కను వ్యవసాయాధికారికి లేదా వ్యవసాయ శాస్త్రవేత్తకు చూపించి, సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. కేవలం పత్తి పంటను రక్షించేందుకు ఇటీవల 10–15సార్లు వివిధ రకాల పురుగు మందులను అధిక మోతాదుల్లో విచక్షణారహితంగా వాడుతున్నారని ఓ సర్వేలో తేలింది.

జాగ్రత్తలు తీసుకోవడం లేదు



పురుగు మందులు పిచికారి చేసేప్పుడు రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఒక్కో మందు ప్రభావం ఒక్కో రకంగా ఘాటైన వాసన ఉంటుంది. ఆ మందులను పిచికారి చేసినప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణం మీదకు వచ్చే అవకాశం ఉంటుంది. పిచికారి చేసేవారు తప్పనిసరిగా గ్లౌజ్‌లు, శరీరం కనబడకుండా దుస్తులు ధరించాలి.

– డాక్టర్ మల్లారెడ్డి, సీనియర్ ప్రొఫెసర్, పొలాస

అవసరం మేరకే వాడాలి



అవసరం మేరకే పురుగు మందులు పిచికారి చేయాలి. చాలామంది రైతులు అవసరం ఉన్నా, లేకున్నా పురుగు మందులు పిచికారి చేయడం ఇటీవల బాగా పెరిగింది. ఏ పురుగైనా తీవ్ర నష్టం చేసినప్పుడు మాత్రమే పురుగు మందు పిచికారి చేయాలి. కాని చాలామంది డీలర్లు చెప్పారని అవసరానికి మించి మోతాదును పంటలపై పిచికారి చేస్తున్నారు. ఇది మానుకోవాలి.

– డాక్టర్ వెంకటయ్య, సీనియర్ శాస్త్రవేత్త, పొలాస



ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా పురస్కారం

ఈల.. భళా..

- ఈలపాటతో గుర్తింపు పొందిన నర్సయ్య
- తెలంగాణలో ఒకేఒక్కడు
- మూడు దశాబ్దాల క్రితమే ఈలరత్న బిరుదు
- నేడు హైదరాబాద్‌లో ఘన సత్కారం

‘ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు సినీ పరిశ్రమలో ఈలపాట రఘురామయ్య ప్రసిద్ధుడు. తెలంగాణలో అరుదైన ఈ కళను సొంతం చేసుకున్న ఒకేఒక్కడు గడ్డం నర్సయ్య’ ఇది మంత్రి కేటీఆర్ ప్రశంస.

శ్రుతి సహిత సంగీతానికి లయబద్ధమైన సాహిత్యం తోడైతే పరవశించని మనసు, స్పందించని మనిషి ఉండడు అంటుంటారు. సంగీతానికి ఉన్న మహత్యం కూడా అదే. యాదృచ్ఛికంగా ప్రారంభమైన ఈల వేసే ప్రక్రియను, ఈలతో పాటలు ఆలపించడాన్ని తదేక దీక్షతో సాధన చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు గడ్డం నర్సయ్య. ఒక భాషలో ఆలపించే గీతం బహుశా ఆ భాష తెలిసినవాళ్లనే స్పందింపజేస్తుంది. అయితే భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల్లో సుప్రసిద్ధ గీతాలను తన ఈలతో ఆలపించి అన్ని వర్గాలవారిని అలరించారు. ఆయనను గురువారం హైదరాబాద్‌లో సినీ కల్చరల్ అకాడమీ, జంట నగరాల సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించనున్న సందర్భంగా కథనం.

సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల జిల్లాకేంద్రానికి చెందిన గడ్డం ఎలయ్య–వెంకవ్వ దంపతుల ఐదుగురి సంతానంలో పెద్దవాడు నర్సయ్య. వ్యవసాయ నేపథ్య కుటుంబంలో జన్మించినా.. పట్టభద్ర విద్యను అభ్యసించారు. అనంతరం జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే ఈలపాటను సాధన చేశాడు. ఆ కాలంలోనే సాంస్కృతిక కార్యక్రమాలపై అనురక్తితోపాటు తన ప్రతిభాప్రదర్శనతో అందరిలో భిన్నంగా కనిపించాలనే తాపత్రయం ఉండేది.

ప్రముఖుల ప్రశంసలు

- 1988 సెప్టెంబర్ 19న ఆకాశవాణిలో యువవాణి శీర్షికన నర్సయ్య ఈలపాటల కార్యక్రమాన్ని సుమారు 25 నిముషాలపాటు ప్రసారం చేశారు.
- 1992లో ఏపీ శాసనసభ స్పీకర్ శ్రీపాదరావు ప్రశంసలు అందుకున్నారు.
- డిసెంబర్ 27, 2011న ఈలతో జనగణమన గీతాన్ని ప్రముఖుల సమక్షంలో ఆలపించారు.
- తన ఈలపాటలతో ప్రత్యేకంగా రూపొందించిన వాయులీన స్వరాంజలి పేరుతో సీడీని హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

అవార్డులు.. రివార్డులు

- 1992లో సినీ గాయని, గాయకుల సంఘం సారథ్యంలో నిర్వహించిన రాజ్‌కపూర్ స్మారక పురస్కారం పొందారు.
- 1984 నవంబర్ 14 సీనియర్ నటి జమున సమక్షంలో నీ మది చల్లగా అనే సినీ గీతంతోపాటు ప్రజాదరణ పొందిన పలు గీతాలను ఈలతో ఆలపించి ప్రశంసలు అందుకున్నారు.
- 1985 సెప్టెంబర్‌లో అప్పటి జస్టిస్ అమరేశ్వరి చేతులమీదుగా ఈల కోకిల బిరుదును అందుకున్నారు.
- 1986 ఆగస్టు 24న ప్రసిద్ధ గాయని లతామంగేష్కర్ ఆలపించిన ఏ మేరీ వతన్‌కీ లోగోం అనే హిందీ గీతాన్ని ఈలతో ఆలపించారు. అప్పటి గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి చేతులమీదుగా ఈలరత్న బిరుదును అందుకున్నారు.
- 2005 ఆగస్టు 4న సిరిసిల్ల నాగుల మల్లయ్య స్మారక పురస్కారం స్వీకరించారు.
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా ప్రభుత్వం రూ.1,00,116 అందించి ఘనంగా సత్కరించింది.

జగిత్యాల । గురువారం । ఆగస్టు । 24 । 2017 సాక్షి

పీఏసీఎస్ సిబ్బంది జల్సా..

- కార్యాలయానికి తాళమేసి విందుకు
- అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం



పీఏసీఎస్‌కు తాళం



దావత్‌కు ప్రభుత్వ జీపును వినియోగించిన సిబ్బంది

వీణవంక(హుజూరాబాద్) ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయం పనివేళల్లో కార్యాలయానికి తాళ మేసిన సిబ్బంది.. బుధవారం విందు చేసుకుంటూ రైతులకు అడ్డంగా దొరికిపోయారు. ఈ సంఘటన కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పీఏసీఎస్‌లో చోటుచేసుకుంది. పీఏసీఎస్ సీఈవోగా ఇటీవల పోతిరె డ్డిపల్లికి చెందిన వ్యక్తి నియమితుడయ్యాడు. బాధ్యతల స్వీకరణ పేరుతో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులకు దావత్ ఇచ్చేందుకు నిర్ణయించుకున్నాడు. కోర్కల్ గ్రామంలోని నరసింహ స్వామి ఆలయం ఆవరణలో విందు ఏర్పాటు చేశాడు. అయితే కార్యాలయాన్ని తెరిచిఉం చాల్సిన సిబ్బంది.. ఏకంగా తాళంవేసి ప్రభుత్వం సమ కూర్చిన జీపులో దావత్‌కు వెళ్లారు. ఇది వివాదాస్పదం గా మారింది. అప్పటికే రుణాల కోసం వచ్చిన రైతులు కార్యాలయానికి తాళమేసి ఉండటంతో వెనుదిరిగారు. దావత్ విషయం తెలుసుకున్న బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మడుగూరి సమ్మిరెడ్డి సిబ్బంది తీరుపై మండి పడ్డారు. ఈ విషయమై పీఏసీఎస్ చైర్మన్ మాడ సాదవరెడ్డి వివరణ కోరగా కార్యాలయానికి తాళం వేయడం సిబ్బంది తప్పేనని.. చర్యలు తీసు కుంటామని తెలిపారు. సీఈవోగా నియమితులైనప్పటి నుంచి సదరు అధికారి రైతులపట్ల దురుసుగా ప్రవర్తిస్తు న్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరు ద్ధంగా కార్యాలయానికి తాళమేసిన సీఈవోపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

సూపరింటెండెంట్ పోస్టులు భర్తీ చేయాలి



వినతిపత్రం ఇస్తున్న టీఎన్‌జీవో నాయకులు

అల్గునూర్(మానకొండూర్): నీటిపారుదల శాఖలో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న సూపరింటెండెంట్ పోస్టులు భర్తీ చేయాలని తెలంగాణ నీటిపారుదల శాఖ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. ఎన్‌టీపీఏ పోస్టులు కూడా అప్‌గ్రేడ్ చేయాలని ఇంజినీరింగ్ చీఫ్ నాగేందర్‌రావుకు బుధవారం వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నీటిపారుదల శాఖలో సూప రింటెండెంట్ పోస్టులు ఏళ్ల తరబడి భర్తీకి నోచుకోవడంలేదని తెలిపారు. అర్హులకు పదోన్నతి కల్పిస్తూ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్న దృష్ట్యా పనుల్లో జాప్యం జరగకుండా ఉండేందుకు పోస్టులు భర్తీ చేయా లని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో టీఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి సురేశ్‌బాబు, టీఎన్‌జీవోస్ ఎల్ఎండీ యూనిట్ అధ్యక్షుడు మామిడి రమేశ్ తదితరులు ఉన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన హరి అశోక్‌కుమార్

జగిత్యాలటౌన్: రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములును టీబీసీ ఐకాస రాష్ట్ర అధ్య క్షుడు హరి అశోక్‌కుమార్ బుధవారం హైద రాబాద్‌లో కలిసి వివిధ సమస్యలపై వినతిప త్రాలు సమర్పించారు. రాములుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగిత్యాల జిల్లాలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని, కులవృత్తులు దెబ్బతిని ఉపాధి లేని బీసీ వర్గాల యువత, మహిళలకు ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు అందజేసేలా ఉత్తర్వులు జారీ చేయా లని కోరారు. అలాగే చట్ట సభల్లో పదోన్నతుల్లో రిజర్వేషన్లకు సిఫార్సులు చేయాలన్నారు. ఆ యన వెంట రాష్ట్ర కార్యదర్శి బండరి విజయ్, జి ల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, డాక్టర్ నాగరాజు, నర్సింహాచారి, కస్తూరి శ్రీమంజరి, పుప్పాల నర్సింగరావు, రుద్ర రవి పాల్గొన్నారు.

‘డబుల్’స్థలం కేటాయింపుపై ధర్నా

- పెగడపల్లిలో రామ భద్రునిపల్లి గ్రామస్తుల ఆందోళన



పెగడపల్లిలో ధర్నా, రాస్తారోకో చేస్తున్న

పెగడపల్లి(ధర్మపురి): ఓ గ్రామానికి చెందిన లబ్ధిదార లకు డబుల్ బెడ్ రూం ఇళ్లకు తమ గ్రామంలో స్థలాన్ని కేటాయించారని నిరసిస్తూ.. మండలంలోని రామభద్రు నిపల్లి గ్రామస్తులు మండలకేంద్రంలో బుధవారం ధర్నా చేశారు. తమ గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని పక్కగ్రామమైన ల్యాగలమర్రి గ్రామస్తులకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలకు కేటాయించారంటూ సుమారు 300 మంది ఆందోళనకు దిగారు. మండలంలోని ఎల్లా పూర్ శివారులో 648 సర్వేనంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలో కొంత కాలంగా కొంత విస్తీర్ణంలో ఐకేపీ ధాన్యం కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. మరి కొంత విస్తీర్ణంలో పశువులు, గొర్లు, మేకలకు ఉపయోగపడు తోంది. ల్యాగలమర్రి గ్రామస్తులకు డబుల్ బెడ్‌రూం నిర్మాణాలకు అధికారులు సదరు స్థలాన్ని కేటాయించారు. అధికారుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రామభద్రునిపల్లి వాసులు ధర్నా చేశారు. సదరు స్థలాన్ని తమకే కేటాయించాలని అంబేద్కర్ చౌరస్తావద్ద రాస్తారోకో చేశారు. మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ లక్ష్మారెడ్డి అక్కడకు చేరుకుని వారితో మాట్లా డారు. రెండురోజుల్లో ప్రభుత్వ భూమిని పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన కారులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్ర మంలో సర్పంచ్ ఎద్దు మల్లక్క, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజన్న ఆదాయం రూ.1.43 కోట్లు

- శ్రావణమాసం ధమాకా



ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

వేములవాడ: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామికి హుండీ ద్వారా రూ.1,43,06,242 ఆదాయం సమకూరింది. శ్రావణమాసంలో 27రోజు లకు సంబంధించి భక్తులు కట్నాలు, కానుకల రూపంలో సమర్పించిన ఆదాయాన్ని బుధవారం ఓపెన్‌స్లాబ్‌లో లెక్కించారు. నగదుతోపాటు 219 గ్రాముల బంగారం, 10 కిలోల వెండి సమకూరినట్లు ఆలయ ఈవో దూస రాజేశ్వర్ తెలిపారు. సీసీ కెమెరాల నిఘా మధ్య లెక్కింపు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

తెలంగాణలోనే కవులకు గుర్తింపు

జగిత్యాల: రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంలోనే కవులకు గుర్తింపు లభించిందని ప్రముఖ చరిత్ర కారుడు జైశెట్టి రమణయ్య అన్నారు. జాగృతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 28న జరుగనున్న జాగృతి కవి సమ్మేళనానికి సంబంధించిన పోస్ట ర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాహితీ సంపదను ప్రపంచానికి వ్యాప్తి చేయడానికి, తెలంగాణ కవులకు సరైన ప్రోత్సాహం గుర్తింపు ఇవ్వాలనే సంకల్పంతో కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమ్మేళనంతోపాటు 2 వేల మంది కవులు రాసిన కవితలతో ఎంపీ కవిత ముద్రణ చేసి విడుదల చేయడం అభినం దనీయమన్నారు. సమావేశంలో జాగృతి జిల్లా అధికార ప్రతినిధి బైరం హరికిరణ్, వెంకటరమ ణరావు, చంద్రశేఖర్, ఉలి, రవీంద్రనాథ్, తాటు రాంచంద్రం, రాజేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

థర్డ్ డిగ్రీ ఎస్పీకి ఎందుకంత గౌరవం?

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్



మాట్లాడుతున్న బండి సంజయ్

సిరిసిల్ల: దళితులు, బీసీలపై ‘థర్డ్ డిగ్రీ’ ప్రయోగించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కాంపాటికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకంత గౌరవాన్ని ఇచ్చిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లా డారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల, జిల్లెల్ల, రామచంద్రా పూర్‌కు చెందిన 8మందిని ఐదు రోజులు నిర్బంధించి ‘థర్డ్ డిగ్రీ’ ప్రయోగించిన ఎస్పీని లడక్‌లో అమరవీరుల స్మారకార్థం నిర్వహించే కార్యక్రమానికి ఎంపిక చేసి పంపడం అభ్యంతరకరమన్నారు. ఎస్పీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని తాము డీఎస్పీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అన్నారు. బీజేపీ నాయకులు ఆడెపు రవీందర్, గడ్డం నాగరాజు, పర్శరాములు, అన్నల్‌దాస్ వేణు పాల్గొన్నారు.

‘ఓనమ్’కు రావాలని మంత్రికి ఆహ్వానం

- మంత్రిని కలిసిన మళయాళీ అసోసియేషన్ సభ్యులు



మంత్రిని కలిసిన అసోసియేషన్ సభ్యులు


మల్లాపూర్(కోరుట్ల): హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈనెల 27న తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న మళయాళీల ప్రతిష్టాత్మక పండుగ ఓనమ్‌కు రావాలని మంత్రి ఐకే.రెడ్డిని తెలంగాణ మళయాళీ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా మున్సిపల్, ఐటీ మంత్రి కేటీఆర్, పర్యాటక, టూరిజం మంత్రి చందులాల్ హాజరవుతున్నారని, ప్రత్యేక అతిథులుగా పాల్గొ నాలని కోరుతూ బుధవారం గృహనిర్మాణ, న్యాయ, దేవదాయ శాఖమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో అసోసియేషన్ సభ్యులు జ్యోతిర్మాయన్, అనిల్‌సింగ్, సాబు, అనిష్, సునిల్ ఉన్నారు.


పల్లెలెలా ఉన్నాయి..!

- ఎన్ఐఆర్‌డీ విద్యార్థుల అధ్యయనం


ముస్తాబాద్(సిరిసిల్ల): భారత్‌లో పల్లెటూళ్లు ఎలా ఉన్నాయి.. రక్షిత నీరు తాగుతున్నారా.. రహదారు లున్నాయా.. వ్యవసాయం ఎలా సాగుతోంది.. ప్రజల జీవన విధానం ఎలా ఉందో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ హైదరాబాద్ కళాశాల విద్యార్థులు వారం రోజుల అధ్యయానికి వచ్చారు. ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లిని సందర్శించారు. గ్రామాల అభివృద్ధిని అధ్యయనం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, విద్య, రవాణా సౌకర్యాలు, నివాస సముదాయాల తీరును పరిశీలిస్తున్నారు. వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతు ఉత్పత్తులను ఎక్కడ విక్ర యిస్తున్నారో తెలుసుకున్నారు. మద్దతు ధర ఎలా లభిస్తోంది.. ఆర్థికంగా ఎలా ఎదుగుతున్నారో ప్రత్య క్షంగా చూసి తెలుసుకుంటున్నామని బృందం నాయకు రాలు శ్రీలత తెలిపారు. ఇంటికో మరుగుదొడ్డి, ఇంకుడు గుంత ఇక్కడే చూస్తున్నామని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులే కాకుండా మయన్మార్ విద్యార్థిని సర్పంచ్ పద్మ ఇంట్లో ఉంటూ అసైన్ మెంట్‌ను తయారు చేస్తున్నారు. వారికి అన్ని వసతులు కల్పించినట్లు సర్పంచ్ తెలిపారు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగు తుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశ లకూ చెదురుతుంది. ఇలా పరిసరాల లోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తు వు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?





జబ్‌హరీ..మెట్‌సెజల్: దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

లై : శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల– 221263) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి: శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

ఫ్రెషర్స్‌డే వేడుకలు



జగిత్యాల: స్థానిక ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన పలు నృత్యాలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అశోక్, రాధాకిషన్, రాంకిషన్, చంద్రయ్య, భాస్కర్, చంద్రశేఖర్, మధుకర్, సత్యనారాయణ, సురేందర్, మహేశ్, కిరణ్‌కుమార్, తిరుపతి, శ్రీనివాస్, గోవర్ధన్, రవికుమార్ పాల్గొన్నారు.

Zone Guide

సమావేశాలు

మేడిపెల్లి: మండల కేంద్రంలో గల ఐకేపీ కార్యాలయంలో గురువారం మండల సమాఖ్య సమావేశం ఉంటుందని ఏపీఎం గట్ల అశోక్ తెలిపారు.

వైద్యసేవలు

మేడిపెల్లి: మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం టీబీ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు.

మండలస్థాయి క్రీడాపోటీలు

జగిత్యాలరూరల్: బాలబాలికలకు జగిత్యాల రూరల్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహించనున్నట్లు ఎంఈవో గాయత్రి తెలిపారు. 30న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 31న బాలురకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ జరుగుతాయన్నారు. వివరాలకు జగిత్యాల రూరల్ స్థాయి క్రీడల కార్యదర్శి కొండపలుకుల కోటేశ్వర్‌రావును 9963159111 సంప్రదించాలని సూచించారు.

నేడు టీవీ తారల సందడి

మేడిపెల్లి: మండల కేంద్రంలో గల పీఎస్‌ఆర్ గార్డెన్‌లో గురువారం టీవీ యాంకర్ శ్రీముఖి, జబర్దస్త్ టీం సభ్యుల కార్యక్రమం ఉంటుందని ఓంసాయి టౌన్ షిప్ వ్యవస్థాపకులు నల్ల మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలకు జరిగే కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

'రెసిడెన్షియల్'లో ప్రవేశాలు

జగిత్యాల: స్థానిక అర్బన్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో అర్హులైన బాలురకు ఉచితంగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారి ఎం.శ్యామ్‌సుందర్ తెలిపారు. చదువును మధ్యలో ఆపేసిన వారు, మానేసిన వారు, కుటుంబ పరిస్థితుల వల్ల బడికి వెళ్లని వారు ప్రవేశానికి అర్హులన్నారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా రాంరెడ్డి

సారంగాపూర్: పీఆర్టీయూ సారంగాపూర్ మండలశాఖ అధ్యక్షుడిగా రాంరెడ్డి ఎన్నికయ్యాడు. ప్రధానకార్యదర్శిగా నరేందర్, అసోసియేట్ అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా నాగరాణి, ఉపాధ్యక్షులుగా వంశీ, మహిళా ఉపాధ్యక్షురాలిగా దేవరాణి, కార్యదర్శిగా దేవరం రాజేంద్రప్రసాద్, మహిళా కార్యదర్శురాలిగా అనుష ఎన్నికయ్యారు.

సమాజ సేవతోనే ఉద్యోగులకు గుర్తింపు

జగిత్యాలరూరల్: ప్రభుత్వ ఉద్యోగులు సమాజ సేవలో పాలుపంచుకుంటే చిరకాలం ప్రజల గుర్తింపు పొందుతారని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మోరపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు అందుకున్న జూపాక సుదర్శన్‌ను, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సురేందర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో డిజిటల్ తరగతులను జెడ్పీటీసీ నాగలక్ష్మి ప్రారంభించారు. సుదర్శన్ తన సొంత ఖర్చులతో రూ.24విలువైన 25 ఐరన్ ట్రీగార్డులను అందజేశారు. సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ దొంగ సునీత, ఎంపీడీవో శ్రీలతరెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ కమలాకర్‌రావు, ఎస్ఎంసీ చైర్మన్లు శ్యామల, హన్మండ్లు హెచ్ఎం శ్రీనివాసమూర్తి, మురళీమనోహరచారి పాల్గొన్నారు.



పాఠశాలలో మొక్కకు నీళ్లు పోస్తున్న సంజయ్‌కుమార్

నక్కల రాధ, ఎంపీటీసీ ఎల్లాల రాధ, నాయకులు నక్కల రవీందర్‌రెడ్డి, నారాయణ, సురేశ్, ధర్మయ్య, గంగరాజం, శేకర్ రెడ్డి, కిష్టయ్య, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

గిర్నీ ప్రారంభం

మండలంలోని అంతర్గాం గ్రామంలో గుడుంబా ఆధారిత గ్రామాలకు పునరావాస లబ్ధిదారులకు రూ.2 లక్షలు మంజూరు కాగా వారు ఏర్పాటు చేసుకున్న పిండిగిర్నిని సంజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్

క్రీడా దుస్తుల పంపిణీ

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని క్రీడాకారులకు సంజయ్‌కుమార్ రూ.12వేలు విలువ గల క్రీడా దుస్తులు ఉచితంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, పీఈటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్

రాయికల్: రాయికల్ మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా ఎలిగేటి అనిల్‌కుమార్ (రాయికల్) టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్ తెలిపారు., అలాగే ఉపాధ్యక్షుడిగా గిల్లె రమేశ్ (అల్లీపూర్), తొగిటి ప్రసాద్ (రాయికల్), ప్రధాన కార్యదర్శిగా బెక్కం తిరుపతి (మూటపల్లి), సహాయ కార్యదర్శిగా మోత్కూరి కృష్ణ (మైతాపూర్), చాంద్‌పాషా (కిష్టంపేట), కోశాధికారి సురతాని మల్లారెడ్డి (ఆలూరు) నియమించినట్లు ఆయన తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా ముల్క జలేందర్ (కొత్తపేట), గాండ్ల అంజిత్ (తాట్లవాయి), నాగిరెడ్డి సాయి (ఇటిక్యాల), బెజ్జంకి సాయి (రామాజీపేట) నియమితులైనట్లు తెలిపారు.



అనిల్‌కుమార్



తిరుపతి

నవరాత్రులు శాంతియుతంగా నిర్వహించాలి

రాయికల్: హిందు, ముస్లింలు ఎంతో పవిత్రంగా నిర్వహించుకునే వినాయక చవితి, బక్రీద్ పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై శివకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక వర్తక సంఘ భవనంలో వినాయక చవితి, బక్రీద్ ఉత్సవాల సందర్భంగా శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి, బక్రీద్ పండగలు ఒకేసారి రావడంతో హిందు ముస్లింలంతా ఐకమత్యంగా ఉంటూ పండగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. జెడ్పీటీసీ గోపి మాధవి, కో–ఆప్షన్ మెంబర్ మొబిన్, ఇంతియాజ్, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ బూర్గుల రాజేందర్, శంకరయ్య, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రవి, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి వాసరి రవి పాల్గొన్నారు.

సారంగాపూర్: వినాయక నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని సారంగాపూర్ స్టేషన్‌హౌజ్ అధికారి, ఏఎస్సై బేగ్ అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండపాల నిర్వాహకులతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఎక్కడ వినాయకుడిని ఏర్పాటు చేసిన ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య, నయీం, లక్ష్మణ్ , నౌషద్, వైస్‌ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈతమొక్కలతో గీత కార్మికులకు ఉపాధి

రాయికల్: ఈతమొక్కలతో గీత కార్మికులకు ఉపాధి కలుగుతుందని ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీధర్ అన్నారు. మండలంలోని ఇటిక్యాల, ఉప్పుమడుగు గ్రామాల్లోని ఈతవనంలో నాటిన మొక్కలను బుధవారం పరిశీలించి వాటర్‌డే సందర్భంగా వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు ఉపాధి కోసం ప్రభుత్వం ఈత మొక్కలు పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. మండలాన్ని గుడుంబ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై గజేందర్, గీత కార్మిక సంఘ నాయకులు పోతవేని రాజేందర్‌గౌడ్, ఉత్కం సాయాగౌడ్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



కిరణ్‌కుమార్

అంశం : వినాయక మండపాలు

ఎస్సై, జగిత్యాలరూరల్



జగిత్యాలరూరల్:

ప్రశ్న: మండలంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: జగిత్యాల మండలంలోని 31 గ్రామపంచాయతీలతో పాటు ఏడు హామ్లెట్ గ్రామాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణకు చర్యలు తీసుకోవడం, వీపీవోల ద్వారా నిఘా పెంచాం.

ప్రశ్న: మండలంలోని వినాయక మండపాల కమిటీల నిర్వహణపై జాగ్రత్తలు వివరిస్తున్నారా?

జవాబు: వినాయకులను ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే వీపీవోల ద్వారా సమాచారం తెప్పించాం. వినాయక మండపాలను అనుమతి తీసుకోవాలని ప్రజాప్రతినిధులకు తెలిపాం.

ప్రశ్న: వినాయక ఉత్సవాలకు ఎలాంటి భద్రత చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతిష్ఠ, నిమజ్జనానికి తీసుకెళ్లే ప్రాంతాల్లో భద్రత ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న: మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: మండలంలో ప్రతిరోజు 2,3 గ్రామాల్లో సాయంత్రం వేళల్లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఇందులో పట్టుబడిన వారిని కోర్టుల్లో హాజరుపరుస్తున్నాం.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకావు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అధమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డేవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అధమ పరావర్తనం
2) అధమ శోషణం, అధమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అధమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో కంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళల్లో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special
Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question

2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.

3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.

4) If the data in both the statements I and II together are not sufficient to answer the question

5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.

22) 1; Only I follows.

23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

తెగులు.. దిగులు

▶మొదటిపేజీ తరువాయి

సాగుచేస్తారు. మొన్నటి వరకు పత్తి పంటలో కలుపు తీసి ఎరువులు వేయడంతో మొక్కలు ఏపుగా పెరిగాయి. వారం రోజులుగా చిరుజల్లులు కురుస్తుండటం, వాతావరణం తేమగా ఉండటంతో భూమి ఎండడంలేదు. దీంతో తేమగా ఉన్న వాతావరణం పురుగులకు, తెగుళ్లకు కలిసివస్తోంది. ఈ నేపథ్యంలోనే నాలుగైదు రోజులనుంచి కురుస్తున్న వర్షాలతో పత్తి పంటకు పురుగులు ఆశించి నష్టంచేస్తున్నాయి.

ఆశిస్తున్న ఆకు ముడత

మొన్నటి వరకు పత్తి చెట్లు ఏపుగా పెరిగి ముడత లేకుండా కనబడటంతో రైతులు దిగుబడులపై ఆశలు పెట్టుకున్నారు. అయితే సాధారణంగా పత్తి విత్తనాలను శుద్ధి చేసి రైతులకు అందజేస్తుండడంతో పంటవేసిన 30 రోజుల వరకు ఎలాంటి రోగాలు రావు. ఆ తర్వాత పంటకు ఎండు తెగులు ఆశిస్తుంది. ఇటీవల కురిసిన వర్షాలతో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఎక్కువగా ఆశించి ముడత రోగం ఆశించి రైతులకు నష్టంచేస్తోంది. రసం పీల్చే పురుగులతో ఆకుముడత, పచ్చదోమ, పేనుబంక క్రమంగా ఆశిస్తోంది. అయితే ఈ ఏడాది పిండినల్లి అసలు లేనట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

పురుగుమందులకు ఖర్చు..

ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి పత్తి రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా తయారైంది. నాణ్యమైన విత్తనాలు దొరకక, సరైన ఎరువులు దొరకక.. ప్రస్తుతం పత్తి పంటకు తెగులు సోకి నష్టం చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులకు అప్పులు తెచ్చి పెట్టామని, ఇప్పుడు పత్తికి ముడుత వస్తుండడంతో వేలాది రూపాయలు ఖర్చు పెట్టి పురుగు మందులు పిచికారీ చేయాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. వీటితో పంటదిగుబడి గణనీయంగా తగ్గుతుందని అంటున్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు అంతంతే..

వ్యవసాయాధికారుల సూచనలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఎక్కువగా ధర్మపురి నియోజకవర్గంలోనే దాదాపు 15వేల ఎకరాల్లో పత్తి పంటవేశారు. ప్రస్తుతం పంటకు తెగుళ్లు సోకినా వ్యవసాయాధికారులు రైతుల క్షేత్రాల్లో పర్యటించడంలేదు. ఏ పురుగుకు ఏ మందు కొట్టాలో తెలియడం లేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వ్యవసాయాధికారులు గ్రామాలకు వస్తే తమ సమస్యలు తెలుస్తాయని అంటున్నారు. పొలాస వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రస్తుతం వచ్చే తెగుళ్లకు పలు సూచనలు చేస్తున్నారు. పంటపై ఏదైనా పురుగు లేదా తెగుళ్లు కనబడితే... రసం పీల్చే పురుగుల నివారణకు 1.5 గ్రాముల ఎసిఫేట్‌ను లీటర్ నీటికి, లేదా ప్రోపినోఫాస్‌ను 2 మి.మీ లీటర్ నీటికి, ఇమిడాక్లోప్రిడ్‌ను 0.4 మి.లీను లీటర్ నీటికి పిచికారీ చేయాలి.

వడివడిగా రోళ్లవాగు..!

సాక్షి, జగిత్యాల :

జిల్లా రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునికీకరణ పనులు ఊపందుకున్నాయి. ధర్మపురి, బీర్‌పూర్ మండలాల పరిధిలోని 25 గ్రామాల్లో 14వేల ఎకరాలకు తాగు, సాగునీరందించే విధంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. గత నెల ఎనిమిదో తేదీన రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత రోళ్లవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పనులను ప్రారంభించిన విషయం తెలిసిందే. దీంతో సాధ్యమైనంత త్వరలో ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో.. కలెక్టర్ శరత్, జగిత్యాల ఆర్డీవో గంటా నరేందర్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ముందుగా ప్రధాన కట్ట పనులను ఇప్పటికే ప్రారంభించారు. ఈ పనులకు సంబంధించి మొత్తం 31.48 ఎకరాలకు భూసేకరణ చేపట్టాల్సి ఉండగా.. ఇప్పటికే అందులో 28.18 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఇరిగేషన్ అధికారులకు అప్పగిస్తూ కలెక్టర్ శరత్ ఉత్తర్వులు జారీచేశారు. మరో 3.30 ఎకరాల పట్టా భూమిని సైతం సేకరించే పనిలో రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమైంది. ఇదిలావుంటే.. ప్రాజెక్టుకు సంబంధించి మరో 193.05 ఎకరాల పట్టా, అసైన్డ్‌భూమిని సేకరించాల్సి ఉంది. దీనికి సంబంధించి ఇప్పటికే సర్వే పూర్తి చేసిన అధికారులు భూసేకరణ కోసం పేపర్ నోటిఫికేషన్‌కు సిద్ధమయ్యారు. ఇటు ప్రాజెక్టు నిర్మాణంలో అటవీశాఖకు సంబంధించింది 600 ఎకరాల భూమి పోతుండడంతో రెవెన్యూ, అటవీ అధికారులు ఇప్పటికే సంయుక్తంగా సర్వే నిర్వహించారు. జిల్లాలో కోరిన చోట.. భూమికి బదులు భూమి ఇచ్చేలా అటవీ శాఖాధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రోళ్లవాగు ఆధునికీరణపనులు ప్రారంభమైన నెల రోజుల్లోనే శరవేగంగా జరుగుతున్న భూసేకరణ పనులతో త్వరలోనే 25 గ్రామాలకు తాగు, సాగునీరు అందే పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ సందర్భంగా జగిత్యాల ఆర్డీవో గంటా నరేందర్ స్పందిస్తూ.. 'జిల్లా కలెక్టర్ శరత్.. రోళ్లవాగు ఆధునీకరణ పనులపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ఆయన ఆదేశాల మేరకు ఇప్పటికే ఆ ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తి చేశాం. సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి చేస్తాం' అన్నారు.

రెండులక్షల మొక్కలు నాటేందుకు సిద్ధం

నేడు మల్లాపూర్‌లో కార్యక్రమం

- హాజరుకానున్న అటవీశాఖ మంత్రి జోగు రామన్న
- ఎంపీ కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కలెక్టర్ శరత్



ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో స్వరూప

మల్లాపూర్(కోరుట్ల): మల్లాపూర్ మండలంలోని వీవీరావుపేట శివారులోని రెవెన్యూ, అటవీ ప్రాంతంలో గురువారం రికార్డుస్థాయిలో 2లక్షల మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అటవీశాఖ మంత్రి జోగు రామన్న, ఎంపీ కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కలెక్టర్ శరత్, ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ ఆలీ హాజరుకానున్నారు. హరితహారంలో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక చొరువతో వీవీరావుపేట శివారులో రికార్డుస్థాయిలో 2లక్షల మొక్కలను నాటేందుకు నెల రోజులుగా ప్రజాప్రతినిధులు, అధికారులతో కార్యాచరణ రూపొందిస్తున్నారు. మంత్రి, ఎంపీ పర్యటన దృష్ట్యా మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి, మండల ప్రత్యేకాధికారి ప్రకాశ్, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో స్వరూప, ఎస్సై సతీష్ ఏర్పాట్లను సమీక్షించారు.

మంత్రి షెడ్యూల్..

మధ్యాహ్నం రెండుగంటలకు మంత్రి జోగు రామన్న వేంపల్లికి చేరుకుంటారు. ఎస్టీ కమ్యూనిటీ స్థలంలో 14వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. గ్రామంలో మొత్తం 50వేల మొక్కలు నాటుతారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

ధర్మపురి: రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని రాయపట్నంలో 1200 ఎకరాలకు నీరందించడానికి గోదావరి ఒడ్డున రూ.13 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం పనులు చేపట్టారు. ఇందుకు సంబంధించిన వివరాలను కొప్పుల కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరించారు. సంవత్సరాలుగా నత్తనడక సాగిన పనులు మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో పనులు ముందుకుసాగాయని అన్నారు. ప్రస్తుతం పనులు పూర్తిదశకు చేరాయని పేర్కొన్నారు. పనులు పూర్తికావడంతో కొప్పుల స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ రామన్న, రైతులు అప్పం తిరుపతి తదితరులున్నారు.

నేడు కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

మెట్‌పల్లి(కోరుట్ల): కాళేశ్వరం ప్రాజెక్టుపై స్థానిక నరేందర్‌రెడ్డిగార్డెన్‌లో గురువారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సుగుణాకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమానికి కలెక్టర్ శరత్ హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తరలివచ్చి తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు.

ఒకటిన ఖిలాఫత్‌డే



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): వచ్చేనెల ఒకటిన ఖిలాఫత్‌డేగా పాటించాలని కోరుతూ బుధవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు గాందారి మహేశ్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీస్, మండలాధ్యక్షుడు శ్రీహరి, ప్రదానకార్యదర్శి కృష్ణప్రదీప్, ఆర్‌ఐ శ్రీనివాస్, ఉపాధ్యయులు, వీఆర్‌వోలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

జగిత్యాలటౌన్: గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని శివసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమి రమణ అన్నారు. పట్టణంలోని బీఎంఎస్ కార్యాలయంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రాబోయే గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసే మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హిందూ సంస్కృతి ప్రతిబింబించేలా వినాయక విగ్రహలను ఏర్పాటు చేయాలని, బాహుబలి, రోబో, వివిధ రూపాల్లో విగ్రహాలను ప్రతిష్టించవద్దని పిలుపునిచ్చారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గుర్తింపులేని ప్రైవేటు కళాశాలలను రద్దు చేయాలని, ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. వసతిగృహలను పక్కాభవనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మహేశ్, అజీజ్, రాజేశ్, సజీద్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఘనంగా రమణారావు జన్మదిన వేడుకలు



పెగడపల్లిలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు



జగిత్యాలలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

పెగడపల్లి(ధర్మపురి): సహకార సంఘం చైర్మన్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలు బుధవారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసిన నా యకులు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రమణారావు టీఆర్ఎస్ పార్టీకి అందిస్తున్న సేవలు, ఆయన చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను కొనియాడారు. అనంతరం నాయకులు రమణారావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. స ర్పంచ్ తాటిపాముల రాజు, యువకులు రక్తదానం చేశారు. ఎంపీపీ సత్తయ్య, వైస్ ఎంపీపీ కరుణాకర్‌రావు, నాయకులు స్వామి, మల్లారెడ్డి, రాజేశ్వర్ రావు, ప్రవీణ్‌రావు, జనా ర్ధన్‌రెడ్డి, ప్రభాకర్, లక్ష్మీరాజం, మల్లారెడ్డి, తిరుపతి, రమేశ్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల: రమణారావు 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. 30 మంది యువకులు రక్తదానం చేశారు. నియోజకవర్గంలో అన్నివర్గాలను ఏకంచేసి ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఘనత రమణారావుదేనని, పార్టీ కార్యక్రమాలతోపాటు సామాజిక సేవలో సైతం తనకంటు ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడని కొనియాడారు. అలాగే ఆర్టీసీ డిపోలోనూ వేడుకలు నిర్వహించారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యాదాసు నాగయ్య, ముస్కరి బాలాజీ, చిత్తరి మధుకర్, తన్నీరు సత్యంరావు, గంగాధర్, తిరుపతి, రాజిరెడ్డి, సాయికుమార్, గణేశ్, సోహె ల్, అజిత్‌కుమార్, అనురాగ్, ఆదిత్య, కిరణ్, బొల్లారపు సురేశ్, ఆస్పత్రి సూపరింటెండెంట్ అశోక్‌కుమార్, రక్తనిధి నిర్వాహకులు శంకరయ్య, టీఎంయూ డిపో అధ్యక్షుడు బిఎన్.రావు, కార్యదర్శి ఎంఎ.రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

జగిత్యాల | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

రైతుకో మొక్క

- దత్తత తీసుకున్న లక్ష్మీపూర్ గ్రామస్తులు
- ప్రారంభించిన కలెక్టర్ శరత్

జగిత్యాలజోన్: మొన్న లక్ష్మీపూర్ రైస్.. నిన్న లక్ష్మీపూర్ సీడ్‌తో జిల్లాలో ఆదర్శ గ్రామంగా వెలుగొందుతున్న జగిత్యాల మండలం లక్ష్మీపూర్ మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామంలోని ప్రతి రైతు ఒక్క మొక్క నాటాలని, అది పెరిగేవరకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఏకగ్రీవంగా నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులందరూ కలిసి బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ శరత్‌ను ఆహ్వానించగా.. ఆయన లాంఛనంగా ప్రారంభించారు. శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత క్యాతం గంగారెడ్డి 250 ట్రీ గార్డులు అందించేందుకు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ గ్రామరైతులు ఇప్పటికే వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ఇప్పుడు మొక్కలను దత్తత తీసుకుని దాని సంరక్షించే బాధ్యతను చూస్తామని చెప్పడం శుభపరిణామమన్నారు. కన్న పిల్లల మాదిరిగానే మొక్కలు పెంచాలని ఆకాంక్షించారు. అనుకున్న స్థాయిలో చెట్లు లేకపోవడంతోనే వర్షాలు పడడంలేదని, దీంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కలెక్టర్ శరత్ లక్ష్మీపూర్ గ్రామ కొండపై ఉన్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో నరేందర్, తహసీల్దార్ మధుసూదన్, ఎంపీడీవో శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ కన్సల్‌టెంట్ అశోక్‌కుమార్, సర్పంచ్ పన్నాల సరిత, సహకార సంఘం అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, గ్రామైఖ్య రైతు సంఘం అధ్యక్షుడు ఏలేటి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



లక్ష్మీపూర్ మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

కేసీఆర్ కిట్ తెలుసా..?

'రాష్ట్ర ప్రభుత్వం ప్రసూతి మహిళలకు ఇస్తున్న కేసీఆర్ కిట్ అంటే ఏంటో తెలుసా.. అందులో ఏమేం ఉంటాయి.. మీ గ్రామంలో ఆ కిట్‌ను ఎవరైనా తీసుకున్నారా.. మీ గ్రామంలోని గర్భిణులు ప్రసూతికి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తున్నారా..ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లుతున్నారా..' అంటూ జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామ మహిళలతో జిల్లా కలెక్టర్ శరత్ మాటామంతి కలిపారు. గ్రామంలో బుధవారం జరిగిన హరితహారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సంబంధమైన విషయాలపై ఆరోగ్య కార్యకర్తలు మహిళలకు వివరించాలని సూచించారు. కేసీఆర్ కిట్ గురించి మహిళలు చెప్పకపోవడంతో ఆయన వాటిగురించి వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని కలెక్టర్ శరత్ చెబుతుండగా.. తమ గ్రామానికి చెందిన ఓ గర్భిణిని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్తే ఎవరూ పట్టించుకోలేదని ఓ మహిళ చెప్పింది. అలాంటి విషయాలు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి

జగిత్యాల: జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ శరత్ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రోల్లవాగు ప్రాజెక్ట్ ఆధునికీరణకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, పబ్లిక్ నోటీసులు జారీచేయాలని సూచించారు. అటవీ భూములకు సంబంధించిన వివరాలు సేకరించాలన్నారు. మడిగికుంట, వెల్మ సంఘం వృద్ధాశ్రమం విషయంలో చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. శ్రీపాదఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు సంబంధించి పబ్లిక్ నోటీసులు జారీచేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసేందుకు తలపెట్టిన సీడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. బొల్లిచెరువు డ్రాఫ్ట్ అవార్డ్‌పై చర్యలు చేపట్టాలన్నారు. పారిశ్రామిక జోన్ల విషయంలో చర్యలు వేగవంతం చేయాలన్నారు. డీఆర్వో శ్యామ్‌ప్రకాశ్, ఆర్డీవో నరేందర్, అటవీశాఖ అధికారి రమేశ్ పాల్గొన్నారు.

హరితహారంపై శ్రద్ధ వహించాలి

హరితహారం విజయవంతంపై అధికారులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ శరత్ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. వివిధ శాఖల ద్వారా మంగళవారం వరకు 60 శాతం మొక్కలు నాటినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖకు 20 లక్షలు లక్ష్యం కాగా.. ఇంతవరకు 7,58,906 మాత్రమే నాటారన్నారు. రెవెన్యూశాఖ 25లక్షలకుగాను 16,80,445, అటవీశాఖకు 40లక్షల లక్ష్యం కాగా.. ఇంత వరకు 28,95,807, ఎక్సైజ్ శాఖకు 11లక్షలకు 3,47,167 మొక్కలు నాటారన్నారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో స్మృతివనాలు ఏర్పాటు చేసేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని పేర్కొన్నారు. మొక్కలు నాటేటప్పుడు రోడ్ల వెడల్పు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎస్సారెస్పీ కెనాల్ నుంచి తాటిపల్లి జంక్షన్ వరకు మొక్కలు నాటాలని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో సైతం మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. హరితరక్షక దళాలను పూర్తిస్థాయిలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. డీఆర్వో శ్యామ్‌ప్రకాశ్, డీఆర్డీఏ పీడీ అరుణశ్రీ పాల్గొన్నారు.

అక్టోబర్ వరకు పంప్‌హౌస్ పనులు పూర్తిచేయండి

కొడిమ్యాల(చొప్పదండి): అక్టోబర్ నెలాఖారు వరకు పంప్‌హౌజ్ పనులు పూర్తిచేయాలని కలెక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలోని పంపుహౌస్ పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంపుహౌస్ పనులకు సంబంధించిన ఒప్పందం ప్రకారం డిసెంబర్ వరకు పూర్తి చేయాలని, అయితే అధికారులు, ప్రజాప్రతినిధులు పనులను ఎప్పటికప్పుడు సమీక్షించడంతో అక్టోబర్ నాటికి పూర్తి కావస్తున్నాయని చెప్పారు. పంపుహౌస్ రహదారి భూసేకరణకు సంబంధించి కోర్టుకేసులో పెండింగ్‌లో ఉన్న గుమ్మడి గంగయ్య అనే రైతుకు భూసేకరణ కింద 10 గుంటలకుగాను రూ.5లక్షల 90 వేల పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం వరకు భూసేరకణ కార్యక్రమం పూర్తిచేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆర్డీవో నరేందర్, తహసీల్దార్ రవీందర్‌రావు, ఈఈ శివశంకర్, వైస్ ఎంపీపీ నాంపెల్లి రాజేశం, సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్, టీడీపీ మండలాధ్యక్షులు సురుగు శ్రీనివాస్,గుర్రం నర్సయ్యగౌడ్, రైతులు ఉన్నారు.



ఎల్లంపల్లి రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

వందశాతం సాధారణ కాన్పులు అయ్యేలా చూడాలి

ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ ఫారూఖీ

జగిత్యాల: కేసీఆర్ కిట్‌లో భాగంగా గర్భిణులను ప్రోత్సహించి వందశాతం సాధారణ కాన్పులు ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగేలా వైద్య సిబ్బంది చూడాలని ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ ఫారూఖీ అన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో హెల్త్ సూపర్‌వైజర్లు, మండల వైద్యాధికారులు, విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజిల్స్, రుబెల్లా క్యాంపెయిన్‌లో భాగంగా ఇప్పటివరకు 40 శాతం టీకాలు ఐదు రోజుల్లో వేశారని, మరో 15 రోజుల్లో ఎంఆర్ టీకాలు వేయించాలని, తల్లిదండ్రులను ప్రోత్సహించేలా చూడాలని అన్నారు. విద్యాధికారులు ప్రతి స్కూళ్లలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుగంధిని, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ ఫారూఖీ

అంజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



కొండగట్టు(చొప్పదండి): కొండగట్టు అంజన్న సన్నిధిలో బుధవారం రద్దీ నెలకొంది. భక్తులు కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భారీగా బారులు తీరారు. బేతాళస్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

ఎస్పీ అనంతశర్మ

జగిత్యాల క్రైం: పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని ఎస్పీ అనంతశర్మ అన్నారు. జగిత్యాల మండలం తాటిపల్లిలోని గోశాల వద్ద బుధవారం మొక్కలు నాటారు. గోశాలలోని గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం ప్రజలు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. రైతులు, గ్రామస్తులు ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటితే భవిష్యత్ తరాలకు మేలుకలుగుతుందని చెప్పారు. డీఎస్పీ కరుణాకర్, సీఐలు శ్రీనివాస్‌చౌదరి, కృపాకర్, ఎస్సైలు కిరణ్‌కుమార్, నవీన్, సర్పంచ్ నీలం భూమన్న, ఎంపీటీసీలు ఎంబారి రాజేశ్వరి, గోశాల సభ్యులు తుర్క రాజిరెడ్డి పాల్గొన్నారు.



జగిత్యాల మండలం తాటిపల్లిలో మొక్కలు నాటుతున్న ఎస్పీ అనంతశర్మ

గోవులను విక్రయించి బలికావొద్దు

గొల్లపల్లి/వెల్గటూరు: గోవులను విక్రయించినా, వధించినా చట్ట ప్రకారం నేరమని, ప్రభుత్వం కఠిన శిక్షలు అమలు చేస్తోందని ఎస్పీ అనంతశర్మ చెప్పారు. గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్, వెల్గటూర్ మండలం రాజారాంపల్లిలో పశువుల విక్రయదారులు, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వెలగటూర్ మండలం రాజారాంపల్లి వద్ద నుంచి చిల్వాకోడూరుకు అక్రమంగా తరలిస్తుండగా 23 గోవులు, 9కోడెలను పట్టుకుని కేసులు నమోదు చేసి గోశాలకు తరలించామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని హెచ్చరించారు. జిల్లాలో గోవుల రవాణా నియంత్రణ కోసం సరిహద్దుల్లో 8చెక్ పోస్టులు ఏర్పాటుచేశామని చెప్పారు. వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా బందోబస్తు ఏర్పాటుచేశామని తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా ప్రజలందరూ మొక్కలునాటి సంరక్షించాలని సూచించారు. సమావేశంలో ధర్మపురి సీఐ శ్రీనివాస్, ఎస్సైలు ఉపేంద్రచారి, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

హలో సాక్షి..
ధర్మపురి : 99891 91966
వెల్గటూరు : 98499 54421
గొల్లపల్లి : 97053 46643
బుగ్గారం : 94901 89622
పెగడపల్లి : 97053 46641



ఆడుకునేదెలా?

- పాఠశాల ప్రాంగణంలో రాళ్లు
- ఆడేందుకు స్థలం కరువు


పాఠశాల ఆవరణలో రాళ్లు

బుగ్గారం: విద్యార్థులకు మానసిక విజ్ఞానంతోపాటు శారీరక పటుత్వం అవసరం. విద్య విజ్ఞానాన్ని పెంచితే ఆటలు శారీరక పెరుగుదలతో పాటూ మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి. విద్యార్థుల ఆటల కోసం పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. మండలంలోని శెకెల్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆడుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న బండరాళ్లు చిన్నారుల ఆటలకు అడ్డంకిగా మారాయి.

చాలాకాలం వరకు పాత భవనంలో కొనసాగిన పాఠశాలను 2008లో ప్రస్తుత భవనంలోకి మార్చారు. నూతన భవనాన్ని నిర్మించేటప్పుడు బండరాళ్లను తొలగించకుండానే తరగతి గదులు నిర్మించారు. మొత్తం 30.3 గుంటల స్థలంలో పాఠశాల ఉండగా అందులో గదుల స్థలాన్ని మినహాయించి ఉన్న ఖాళీ స్థలంలో అధిక భాగం సుమారు 300 చదరపు మీటర్లు బండరాళ్లే ఆక్రమించాయి. దీంతో ఆడుకునేటప్పుడు కొన్నిసార్లు పిల్లలు గాయపడ్డ సంఘటనలు ఉన్నాయి. ఏళ్లు గడుస్తున్న వీటిని తొలగించడానికి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. దీంతో విద్యార్థులు ఆటలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రాథమిక పాఠశాలలో 31 మంది, ఉన్నత పాఠశాలలో 49 మంది విద్యార్థులు చదువుతున్నారు. శెకెల్ల, రాళ్లపల్లి విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. జాతీయ పండుగల్లాంటి సందర్భాలలో ఆటలు ఆడించాలంటే ఉన్న కాస్త స్థలంలోనే సర్దుకుపోతున్నామని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ సైతం లేకపోవడంతో పందులు, పశువులు లోనికి వస్తున్నాయి. దీంతో పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రమవుతుంది. పాఠశాలలో పెంచిన మొక్కలకు రక్షణ కరువైంది.

ఆడలేకపోతున్నాం



పాఠశాల ఆవరణలో పెద్ద పెద్ద బండరాళ్లు ఉండడంతో ఆటలు ఆడడానికి ఇబ్బందిగా ఉంది. వీటిని తొలగించినట్లయితే మాకెంతో సౌకర్యవంతంగా ఉంటుంది. **-బి.రాకేశ్, తొమ్మిదో తరగతి**

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



ప్రహరీ నిర్మాణం గురించి గతంలో ఒకసారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. బండరాళ్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను పైఅధికారులకు నివేదిస్తాం. **-రాజమహేందర్‌రెడ్డి, ఎంఈవో**



వెల్గటూరు: స్థానిక పోలీస్‌స్టేషన్ రోడ్డులోని పల్లపు ప్రదేశంలో వర్షపు నీరు నిలిచి పెద్ద గుంత ఏర్పడింది. దీనిలో జనావాసాల నుంచి వచ్చే మురుగు నీరు కలిసి దుర్గంధం వస్తోంది. మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని జూనియర్ కళాశాల విద్యార్థులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

న్యూస్ బాక్స్

గ్రామాల్లో అధికారుల పర్యటన

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అధికారులు పర్యటించారు. లక్ష్మీపూర్‌లో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, వెంగళాయిపేటలో తహసీల్దార్ లక్ష్మారెడ్డి ఆకస్మిక పర్యటనలు చేశారు. హరితహరంలో నాటిన మొక్కలను పరిశీలించి, వాటర్‌డే నిర్వహిస్తున్న తీరును తనిఖీ చేశారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ ప్రతి బుధవారం గ్రీన్ డే పాటించి ప్రతి మొక్కకు నీళ్లు పోయాలని, ఇందుకు కూలి చెల్లిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై ఆరా తీశారు. పంచాయతీ కార్యదర్శులు శివపాల్‌సింగ్, వాజిద్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఏవో కరుణ బుధవారం పంటలను పరిశీలించారు. ఆరవెల్లి, మద్దులపల్లి శివారుల్లో వరిని పరిశీలించి సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరిపైరుపై జింకులోపం ఏర్పడి పంట ఎదుగుల క్షీణిస్తుందన్నారు. ఏఈవోలు అశోక్, సరిత, అనూష ఉన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు తరలిరావాలి

గొల్లపల్లి: మెట్‌పల్లి నరేందర్‌రెడ్డి గార్డెన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు తరలిరావాలని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లాల రవీందర్‌రెడ్డి కోరారు. గొల్లపల్లిలో విలేకరులతో మాట్లాడారు. గురువారం జరిగే కార్యక్రమానికి నిజామాబాద్, పెద్దపల్లి ఎంపీలు కవిత, సుమన్, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ హాజరవుతారన్నారు.

తహసీల్దార్‌కు వినతి

ధర్మపురి: గణేశ్ మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ల పేరుతో అధికారులు డబ్బులు వసూల్ చేయడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. భక్తి శ్రద్ధలతో జరుపుకునే హిందువుల పండుగలపై ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. నాయకులు బండారి లక్ష్మణ్, సంగెపు గంగారాం, పిల్లి శ్రీనివాస్, రంగు అశోక్, బెజ్జారపు లవన్, ఆకుల శ్రీనివాస్, గంధం రమేశ్ ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



గొల్లపల్లి: మండలంలోని భీంరాజ్‌పల్లి లో శ్రీ ఆభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం గ్రామానికి చెందిన దాతలు నిర్మాణ కమిటీకి విరాళాలు అందజేశారు. బొమ్మెన రాజయ్య రూ.10వేలు, రేవెళ్లి సరోజన రూ.10వేలు, సింగారపు తిరుపతి రూ.10 వేలు, రేవెళ్లి లింగయ్య రూ.10 వేలు, దాసరి శివరాజం 5వేలు, దొనకంటి శ్రీనివాస్ 5వేలు, పిన్నం రాజిరెడ్డి రూ.5వేలు అందజేశారు. కంది సత్యం, రేవెళ్లి రాజలింగు, దూస శ్రీనివాస్, తిరుపతి, సామల లక్ష్మణ్, తక్కల శేఖర్, సింగారపు కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ


కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

గొల్లపల్లి: అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని తహసీల్దార్ సుమా చౌదరి హెచ్చరించారు. గొల్లపల్లిలోని కుర్మవాడ, ఎస్సీకాలనీ, బెస్తవాడలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. గుడ్లు చిన్నవిగా ఉన్నాయని ఇలాంటివి తీసుకోవద్దన్నారు. గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశారు. చిల్వాకోడూర్‌లో ప్రత్యేకాధికారి జ్యోతి, రాఘవట్నం కేంద్రాలను ఎంపీడీవో నర్సయ్య తనిఖీ చేశారు.

ఎత్తిపోతలతో అన్ని చెరువులు నింపాలి


మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

ధర్మపురి: కొత్తగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్‌తో అన్ని చెరువులకు నీరందించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని జైనాలో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్, పంపింగ్ చేస్తున్న తీరును బుధవారం ఆయన పరిశీలించారు. జైనాలో ఉన్న ఒక్క ఊర చెరువును మాత్రమే లిఫ్ట్‌ద్వారా నింపుతున్నారని కోస్నూర్‌పల్లెలో ఉన్న ఊరచెరువు, వెంకటమ్మ చెరువు కింద ఉన్న కొత్త చెరువును నింపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సలీం, సత్యనారాయణ, మల్లారెడ్డి, చంద్రశేఖర్, అమర్ ఉన్నారు.

లోకల్ వాయిస్

నిధులు కేటాయించాలి



వెల్గటూరు: మండలంలోని రాజారాంపల్లి గ్రామంలోని యాదవ కమ్యూనిటీ హాల్‌కు ప్రహరీ నిర్మించడానికి నిధులు కేటాయించాలి. ప్రహరీ లేక కమ్యూనిటీ హాల్ పశువులకు నిలయంగా మారింది. ఎమ్మెల్యే ఈశ్వర్ చొరవ చూపి నిధులు కేటాయించాలి.

-గెల్లిశేఖర్, రాజారాంపల్లి

గుంతలు మూసేయాలి



వెల్గటూరు: వరంగల్ రాయపట్నం స్టేట్ హైవేపై రాయపట్నం నుంచి వెలగటూరు వరకు రోడ్డు ధ్వంసమయి గుంతలు ఏర్పడ్డాయి. వీటిలో నిత్యం ద్విచక్ర వాహనదారులు పడి గాయపడుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు పరిశీలించి వీటిని మూసేయాలి.

-జక్కుల తిరుపతి, రాజారాంపల్లి



వెండితెర



లై: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00
ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00
దర్శకుడు: నటరాజ్(జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00
జబ్‌హరీ..మెట్‌సెజల్:
దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

ప్రమాదకరంగా గుంత



బుగ్గారం: జాతీయ రహదారి 63 నుంచి మండలంలోని యశ్వంతరావుపేట గ్రామానికి వెళ్లే ఎక్స్‌రోడ్డు వద్ద ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులకు రాత్రిపూట ప్రమాదానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి గుంత పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రెవెన్యూ రికార్డుల సవరణ

గొల్లపల్లి: మండలంలోని భీంరాజ్‌పల్లి, రాఘవపట్నం గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ రికార్డుల సవరణ చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల పట్టాదారు పాసుపుస్తకంలో తప్పులు సవరించారు. వాటిని ఆన్‌లైన్‌లో కంప్యూటరీకరణ చేశారు. తహసీల్దార్ సుమాచౌదరి, సర్పంచ్ ఎల్లవ్వ, రాఘం శంకరయ్య, వీఆర్వో గౌస్, సాక్షర భారత్ కోఆర్డినేటర్లు అశోక్, వినోద పాల్గొన్నారు.

రక్త నిర్ధారణ పరీక్షలు

వెల్గటూరు: మండలంలోని గుల్లకోట జెడ్పీ హైస్కూల్లో బుధవారం రక్త నిర్ధారణ పరీక్షలు చేశారు. రక్తంలో ఎన్ని గ్రూపులు ఉన్నాయి. వాటిని ఎలా నిర్ధారించాలి అనే విషయం జీవశాస్త్రం ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం శారద, తిరుపతిరావు, పీఈటీ శ్రీనివాస్ ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి



బుగ్గారం: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని బుగ్గారం సర్పంచ్ సుద్దాల శరత్‌చందర్ అన్నారు. వాటరింగ్ డే సందర్భంగా బుధవారం బుగ్గారంలో హరితహారంలో నాటిన మొక్కలకు నీరు పోశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ మంగ, నాయకులు జోగినపల్లి సుచేందర్, విజయ్ పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో బోధించాలి

వెల్గటూరు: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో పనిచేసి విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ఇన్‌చార్జి జేసీ ముషరఫ్ అలీ అన్నారు. గ్రామ తనిఖీలో భాగంగా బుధవారం మండలంలోని ముత్తునూరు గ్రామంలోని హైస్కూల్, అంగన్‌వాడీ కేంద్రాలు, చెగ్యాం, ముక్కట్రావుపేట, కోటిలింగాల, రాంనూరు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలను తనిఖీచేశారు. విద్యార్థులు అర్థం చేసుకునేలా బోధించాలన్నారు. బట్టీ విధానానికి స్వస్తిచెప్పాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు, బోధించే ఉపాధ్యాయులను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తహసీల్దార్ రాజేశ్, హెచ్‌ఎం సర్సింగం, యాగండ్ల తిరుపతి పాల్గొన్నారు.



ముత్తునూరులో చిన్నారులతో ముచ్చటిస్తున్న జేసీ

హరిత తెలంగాణ అందరి బాధ్యత

బుగ్గారం: హరిత తెలంగాణా రూపుదిద్దుకోవాలంటే ప్రజలు అందరూ హరితహారంలో భాగస్వాములు కావాలని ధర్మపురి పీఏసీఎస్ చైర్మన్ బాదినేని రాజేందర్ అన్నారు. హరితహారంలో భాగంగా బుధవారం చిన్నాపూర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. సకాలంలో వర్షాలు పడకపోవడానికి కారణం అడవులు అంతరించడమే అన్నారు. సర్పంచ్ పొదం కవిత, నాయకులు కొమురయ్య, ఈవోపీఆర్డీ శ్రీధర్, బీట్ అధికారి శ్రీకాంత్, దాసరి లచ్చయ్య పాల్గొన్నారు.



బుగ్గారం: చిన్నాపూర్‌లో మొక్క నాటుతున్న రాజేందర్

వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో..

వెల్గటూరు: మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం చైర్మన్ ముల్కల గంగారం ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. కేడీసీసీ డైరెక్టర్ రాంమోహన్‌రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. రాంమోహన్‌రావు మాట్లాడుతూ మొక్కలు మన జీవనవేస్తాలన్నారు. అందరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఏఎంసీ చైర్మన్ ముల్కల గంగారం, వైస్ చైర్మన్ పడిదం నారాయణ, సర్పంచ్ గంగాధర్, చక్రపాణి, గంధం రవి, ఆలయ కమిటీ చైర్మన్ పదిర నారాయణరావు, పాత రాజేశం, రాజేశ్వర్‌రెడ్డి, సుధాకర్ రావు, నూనె శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

గొల్లపల్లి: మండలంలోని శ్రీరాములపల్లి, రాఘవపట్నం, అగ్గిమల్ల, కేజీబీవీ, గుంజపడుగు, మోడల్‌స్కూల్, గొల్లపల్లి జెడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికలు, మల్లన్నపేట పాఠశాలల్లో పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, అధ్యక్షుడు ఎంఎ బాసిత్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పీఆర్సీ కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి శ్రీను, రమేశ్, మల్లేశం, వాజిద్, రవీందర్ పాల్గొన్నారు.



Zone Guide

29న పెగడపల్లిలో త్రీకే రన్



పెగడపల్లి: పెగడపల్లిలో ఈ నెల 29న ఉదయం ఏడు గంటలకు క్రీడా దినోత్సవం(ధ్యానచంద్ జయంతి) సందర్భంగా పోలీసుల సౌజన్యంతో త్రీకే రన్ నిర్వహించనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ తెలిపారు. పరుగు పందెం నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఎస్సై వెంకట్‌రెడ్డి అందజేస్తారని ఆయన తెలిపారు. ఉత్సాహవంతులైన యువకులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని మరింత సమాచారం కోసం 8008494801కు సంప్రదించాలని సూచించారు.

నియామకం



రాజేశం

పెగడపల్లి: పెగడపల్లి గ్రామ బీజేపీ అధ్యక్షుడిగా జడల రాజేశం నియామకమయ్యారు. ఆయనను నియమిస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల గంగమల్లేశం బుధవారం ఉత్తర్వు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

సీపీఎస్ రద్దుకు ప్రచారం

గొల్లపల్లి: సీపీఎస్‌ను రద్దు చేయాలని, సెప్టెంబర్ 1న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టాలని కోరుతూ టీఎస్‌పీఎస్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల వెంట ప్రచారం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మంతెన కౌశిక్ మండలంలోని ఆత్మకూర్, దమ్మన్నపేట, రాజోల్లపల్లి, లక్ష్మీపూర్, భీంరాజ్‌పల్లి పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. సీపీఎస్ రద్దయ్యే వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులు కలిసి పోరాటం చేయాలన్నారు.

ఇంటర్వ్యూ

రాధిక
అంశం : అంగన్‌వాడీ కేంద్రాలు
సూపర్‌వైజర్, వెల్గటూరు



వెల్గటూరు:

ప్రశ్న: మండలంలో మొత్తం ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి?
జవాబు: మొత్తం 52 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి.
ప్రశ్న: మండలంలో ఏ సెంటర్లకు అంగన్‌వాడీ టీచర్లు లేరు?
జవాబు: జగదేవుపేట, వెంకటాపూర్ సెంటర్లకు అంగన్‌వాడీ టీచర్లు లేరు. నాలుగు హెల్పర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి.
ప్రశ్న: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంత మంది పిల్లలు నమోదయ్యారు?
జవాబు: అంగన్‌వాడీ కేంద్రాల్లో 6 నెలల నుంచి 3 ఏళ్ల వయసు పిల్లలు 1355, ఆరు ఏళ్ల వయసు వరకు ఉన్న పిల్లలు 832 మంది ఉన్నారు.
ప్రశ్న: బాలింతలు, గర్భిణులు ఎంత మంది ఉన్నారు?
జవాబు: వెల్గటూరులో గర్భిణులు 400, బాలింతలు 2476 మంది ఉన్నారు.
ప్రశ్న: అంగన్‌వాడీల్లో గుడ్లు పంపిణీ చేస్తున్నారా?
జవాబు: పిల్లలకు రోజుకో గుడ్డు పంపిణీ చేస్తున్నాం. బుధవారం రెండు గుడ్లు ఇస్తున్నాం.



హలో సాక్షి..

కోరుట్ల : 9440061630,
కోరుట్ల టౌన్ : 9948187248,
కోరుట్ల రూరల్ : 9441441764
మెట్‌పల్లి : 9848499500,
మెట్‌పల్లి రూరల్ : 9440008524,
ఇబ్రహీంపట్నం : 9553955661,
మల్లాపూర్ : 9949874862
కథలాపూర్ : 9346651478

గాంధీ విగ్రహాన్ని బాగుచేయండి.. సారూ



ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్ కొండాపూర్ గ్రామం లోని గాంధీ విగ్రహం చేయి విరిగిపోయింది. మన జాతిపిత, మహాత్మగాంధీ విగ్రహాన్ని ఎవరూ పట్టించు కోవడం లేదు. ప్రజాప్రతినిధు లు, అధికారులు స్పందించి గాంధీ విగ్రహం చేయి బాగు చేయించాలి.

-రమణ, ఫకీర్ కొండాపూర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

ఉపాధిహామీపై భారం

పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలని హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మొక్కలను విరివిగా నాటాలంటే కొందరితో సాధ్యం కాదని, అన్ని శాఖల సమన్వయం అవసరమని భావించింది. శాఖల వారీగా అధికారులకు లక్ష్యం నిర్దేశించినప్పటికి ప్రధానంగా ఉపాధిహామీ సిబ్బందిని అందరూ వినియోగించుకోవడంతో తమపై భారం అధికమవుతుందని సిబ్బంది వాపోతున్నారు. ఇతర శాఖల అధికారులు చెప్పిన మేరకు గుంతలు తవ్వించడానికి కూలీలను సర్దుబాటు చేయడం తలనొప్పిగా మారిందంటున్నారు క్షేత్రస్థాయి సిబ్బంది. ఈ విధంగా తమపై భారం మోసే బదులు ఆయా శాఖల వారు కూలీలను ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందని భావిస్తున్నారు.

కథలాపూర్: మండలంలో 18 గ్రామాలుండగా 7.20 లక్షల మొక్కలు నాటాలన్నది లక్ష్యం. మొక్కలు నాటేందుకు వివిధ శాఖల వారీగా లక్ష్యం నిర్ధేశించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ఉపాధి హామీ కూలీలతో గుంతలు తవ్వించడం, మొక్కలను నర్సరీల నుంచి నాటే ప్రదేశాలకు వినియోగించుకుంటున్నారు. దీంతో సొంతశాఖ అధికారుల నుంచే కాకుండా ఇతర శాఖల అధికారులు హరితహారంపై ఒత్తిడి చేయడంతో ఎటూ పాలుపోని స్థితిలో ఆందోళనకు గురవుతున్నామని ఇబ్బంది పేర్కొంటున్నారు. హరిత హారంలో ఉపాధిహామీ ద్వారా 2.64 లక్షల మొక్కలు నాటించారు. ఇతరశాఖల ద్వారా మరో 2.78 లక్షల మొక్కలు నాటారు.

శాఖల వారీగా..

వ్యవసాయశాఖ 34వేలు, అబ్కారీ 53 వేలు, ఐకేపీ 85 వేలు, పోలీస్ 900, రెవెన్యూ 1.50 లక్షలు, అటవీశాఖ 1.85 లక్షలు మొక్కలు నాటించారు. ఏ శాఖల అధికారులకు లక్ష్యం నిర్ధేశించారో ఆ శాఖ వారు కూలీలను ఏర్పాటు చేసుకుని గుంతలు తవ్వించి మొక్కలు నాటిస్తే లక్ష్యం పూర్తయ్యేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



పోతారం శివారులో మొక్కలు నాటుతున్న ఉపాధిహామీ కూలీలు

అదనపు భారమే

ఉపాధిహామీ కూలీలతో హరిత హారంలో భాగంగా గుంతలు తవ్వించడంతో గ్రామాల్లో సిబ్బందిపై భారం పడుతోంది.

రాజేందర్, ఏపీవో, కథలాపూర్

న్యూస్ బాక్స్

సెల్‌ఫోన్ దుర్వినియోగంపై విచారణ జరపాలి

మెట్‌పల్లి: మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమరాణికి ప్రభుత్వం కేటాయించిన సెల్‌ఫోన్ దుర్వినియోగమవుతోందని స్వపక్షానికి చెందిన కౌన్సిలర్లు, నాయకులు బుధవారం కమిషనర్ నర్సయ్య దృష్టికి తీసుకెళ్లారు. సెల్‌ఫోన్‌ను చైర్‌పర్సన్‌కు బదులు మరో వ్యక్తి వినియోగిస్తున్నారని కమిషనర్‌కు వివరించి అతనిపై చర్యలకై పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణాధ్యక్షుడు బర్ల సాయన్న, వైస్‌చైర్మన్ మార్గం గంగాధర్, కోఅప్షన్ సభ్యుడు సంజీవ్ పాల్గొన్నాడు.

జాగృతి కన్వీనర్‌కు సన్మానం

మెట్‌పల్లి: తెలంగాణ జాగృతి నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించబడ్డ ఎండీ జావీద్‌ను వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బుధవారం చైర్మన్ బాల్క సురేష్‌తో పాటు డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి, ఏఎంసీ వైస్‌చైర్మన్ తిరుపతిరెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, సూపర్‌వైజర్ రమణ పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో రమణారావు జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి: టీఎంయూ డివిజన్ గౌరవ అధ్యక్షుడు వోరుగంటి రమణారావు జన్మదిన వేడుకలను ఆర్టీసీ డిపో ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి రాజన్న, అధ్యక్షుడు రాములు, నాయకులు టీఎస్‌రావు, శేఖర్, ప్రభాకర్, మహేందర్, సుదర్శన్, నగేష్, తిరుపతి పాల్గొన్నారు.

రైతు సదస్సును విజయవంతం చేయండి

కథలాపూర్: మెట్‌పెల్లిలో ఈనెల 24న నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరిగే రైతు సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు నాగం భూమయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ నాగేశ్వర్‌రావు కోరారు.

సామూహిక సెలవు పత్రాలు అందజేత

కథలాపూర్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మండల ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు బుధవారం ఎంఈవో ఆనందరావుకు వినతిపత్రం ఇచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి సామూహికంగా సెలవు కోరుతూ, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

చక్కెర ఫ్యాక్టరీని తెరవాలని రాస్తారోకో

మెట్‌పల్లి : ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని తెరవాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో బుధవారం ఎన్ఎస్‌యూఐ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొని నడిపించాలన్నారు. జర్నలిస్టులందరికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పెంట ప్రణయ్, నాయకులు షకీల్, పూదరి నరేందర్, వంశీ, రాజేందర్, భరత్, హరి పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న నాయకులు

వినాయక నవరాత్రులకు సౌకర్యాలు కల్పించాలి

కోరుట్లటౌన్: వినాయక నవరాత్రులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డికి బుధవారం బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిని గుంతలుగా మారాయన్నారు. వాగులో నీరు లేనందున జేసీబీతో నిమజ్జనానికి విశాలమైన గుంతలు ఏర్పాటు చేయాలని అన్నారు. వినాయక మండపాలు ఉన్న వీధుల్లో వీధిలైట్లు పెట్టించాలని అన్నారు. మంచినీటి వసతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఇందూరి తిరుమల వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందూరి సత్యం, చందు, మహేశ్, గిన్నెలశ్రీకాంత్, అరవింద్, చిట్యాల ప్రేమ్, దామ రాజేష్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మెట్‌పల్లి: మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం, అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలని కమిషనర్ నర్సయ్య సూచించారు. పట్టణంలోని 13, 14వార్డుల్లో బుధవారం వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏకలవ్యనగర్ లోని పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లోను తనిఖీలు చేశారు. ఆర్‌వో కమర్ హైమద్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినితో మాట్లాడుతున్న కమిషనర్ నర్సయ్య

లోకల్ వాయిస్

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



మల్లాపూర్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి.

-ఎండీ.షబ్బీర్, మల్లాపూర్

రోడ్డు మరమ్మతు చేయండి



మల్లాపూర్–మొగిలిపేట బీటీ రోడ్డు గత 10 ఏళ్లుగా గుంతలమయంతో పాటు వర్షాలకు పూర్తిగా దెబ్బతిని వాహన ఛోదకులకు ప్రమాదం పొంచి ఉంది. తక్షణమే సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలి.

-పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మల్లాపూర్



వెండితెర



తెలుగు

జయ జానకి నాయకా: లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;
నేనే రాజు నేనే మంత్రి : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;
గౌతంనందా: సాయికృష్ణ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;
ఫిదా: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;



మహాలక్ష్మికి బోనాలు

కథలాపూర్: కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో బుధవారం మహాలక్ష్మి బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి దేవతకు నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదన కార్యక్రమం నిర్వహించారు.

Zone Guide

విద్యుత్ బిల్లుల వసూలు

మల్లాపూర్: మండలంలోని మల్లాపూర్, ముత్యంపేట, సిరిపూర్, రత్నాపూర్, రేగుంట, గుండంపల్లి, కొత్తదాంరాజుపల్లి గ్రామాల్లో గురువారం విద్యుత్ బిల్లులు వసూలు చేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ మనోహర్ తెలిపారు.

సిలిండర్ల సరఫరా

మల్లాపూర్: మండంలోని ముత్యంపేట, వేంపల్లి, వెంకట్రావ్‌పేట, గొర్రెపల్లి గ్రామాలలో గురువారం సిలిండర్లను సరాఫరా చేయనున్నట్లు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకుడు తోట రాజం తెలిపారు.

కసూర్బాలో అడ్మిషన్లు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రత్యేక అధికారి కల్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 10వ తరగతిలో చేరగోరే బాలికలు ఆధార్‌కార్డు జిరాక్స్, టీసీ, బోనాఫైడ్ సర్టిఫికేట్లను తీసుకుని ఈనెల 30 లోగా రావాలని కోరారు.

రేపు విత్తన మట్టి వినాయకుల పంపిణీ

మెట్‌పల్లి: వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో విత్తన మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్ తెలిపారు. పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం వద్ద ఉదయం పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు.

బీమా గ్రామంగా కోజన్‌కొత్తూర్

ఇబ్రహీంపట్నం: మెట్‌పల్లి ఎల్‌ఐసీ బ్రాంచి పరిధిలో 2015–16 ఆర్థిక సంవత్సరానికి గాను ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్ కొత్తూర్ గ్రామాన్ని బీమా గ్రామంగా ఎంపిక చేసినట్లు బ్రాంచ్ మేనేజర్ అమరేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం గ్రామంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌ఐసీ ఏజెంట్ కలిగేటి మల్లేశ్ రూ.50 పాలసీలు ఈ ఆర్థిక సంవత్సరంలో చేయించినట్లు తెలిపారు. ఇందుకు గాను ఎల్‌ఐసీ మెట్‌పల్లి బ్రాంచ్ నుంచి గ్రామంలోని మల్లికారునస్వామి ఆలయం వద్ద రూ.50వేలతో సోలార్ లైట్లను ఏర్పాటు చేసేందుకు గాను చెక్కును అందజేశారు. ఏబీఎం పురుషోత్తం, డీవో సురేందర్‌రెడ్డి, ఎల్‌ఐసీ ఏజెంట్ మల్లెష్, ఉపసర్పంచ్ మహేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో అధికారుల తనిఖీలు

కోరుట్లరూరల్: మండలంలోని నాగులపేట గ్రామాన్ని ఎంపీడీవో సంతోష్‌కుమార్, వెంకటాపూర్ గ్రామాన్ని బుధవారం తహసీల్దార్ సత్యనారాయణ, జోగన్‌పల్లి గ్రామాన్ని ఏపీడీవో సుందర వరదరాజన్ తనిఖీలు నిర్వహించారు. తహసీల్దార్ సత్యనారాయణ ,సర్పంచ్ కళావతి, భూమయ్య, లహరి, ఐకేపి ఏపీవో శంకర్ పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని రత్నపూర్, సిరిపూర్, వీవీరావుపేట గ్రామాల్లో ప్రత్యేకాధికారి, మార్కెటింగ్ ఏడీ ప్రకాశ్ తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో స్వరూప తనిఖీ చేశారు. ఎంఈవో శ్రీనివాస్, ఏపీఎం దేవరాజు, ఎపీవో వెంకన్న, సూపర్‌వైజర్ శైనీ, ఎంసీవో గంగాధర్ నాయక్ పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని అంబారిపేట, చింతకుంట, పెగ్గెర్ల గ్రామాల్లో తని ఖీ,గ్రీన్‌డే నిర్వహించారు. ప్రత్యేకాధికారి రాజన్న, తహసీల్దార్ మధు, ఎంపీడీవో భూమేశ్వర్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్‌లో తహసీల్దారు సుజాత, వేములకుర్తి ఎంపీడీవో శశికుమార్, భర్తీపూర్‌లో మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ తనిఖీలు చేశారు. ఆర్ఐ శ్రీనివాస్ వీఆర్వోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: మధ్యాహ్న భోజనం తనిఖీ

ఇంటర్వ్యూ



డాక్టర్ ధీరజ్
అంశం : పశువైద్యం
పశువైద్యాధికారి, కోరుట్ల

కోరుట్లరూరల్:

ప్రశ్న: గొర్రెల యూనిట్లు ఎంత మంది లబ్ధిదారులకు ఇచ్చారు?
జవాబు: గొర్రెల పథకం కింద మండలంలో 92 మంది లబ్ధిదారులకు 92 యూనిట్లు మంజూరు చేశాం. యూనిట్‌కు 21 గొర్రెల చొప్పున 1932 గొర్రెలను పంపిణీ చేశాం.

ప్రశ్న: వర్షాకాలంలో రోగాలు రాకుండా జాగ్రత్తలు చెప్పండి?
జవాబు: షెడ్లను, పశువులను రోజు శుభ్రంగా కడగాలి. దాణ, నీరు కలుషితం కాకుండా చూసుకోవాలి. వారానికి ఒకసారి పశువైద్యాధికారి ఇచ్చే సూచనలు పాటిస్తే సరిపోతుంది.

ప్రశ్న: అన్ని గ్రామాలలో పశువులకు టీకాలు వేసేందుకు వెళ్తున్నారా.?
జవాబు: 354 దుడ్డెలకు, దూడలకు నట్టల నివారణ మందులు తాగించాము. 973 గొర్రెలకు ఈటి, చిటుకు రోగ నివారణ టీకాలు వేశాం.

ప్రశ్న: గొర్రెల పథకంలో ఇచ్చిన గొర్రెలు చనిపోతున్నాయా?
జవాబు: గొర్రెల పథకంలో పంపిణీ చేసిన గొర్రెల్లో ఇప్పటి వరకు 14 గొర్రెలు చనిపోయాయి. గొర్రెలు చనిపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సూచిస్తున్నాము.

మోడల్ స్కూల్‌లో వెల్‌కమ్ పార్టీ

మల్లాపూర్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో బుధవారం ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన వెల్‌కమ్ పార్టీ వేడుకలు అలరించాయి. ముఖ్యఅథితిగా ఎస్సై సతీష్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను సాధించేందుకు శ్రమించాలని అన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ ఎండీ.అలీ మొద్దిన్, ఎస్ఎమ్సీ చైర్మన్ ఆనంద్, ఆధ్యాపకులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పర్యావరణంపై అవగాహన కల్పించాలి

మెట్‌పల్లి: పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి సూచించారు. పట్టణంలోని 11వార్డులో ఉన్న ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ అంతరించిపోతున్న పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కౌన్సిలర్ చెట్లపల్లి మీనా, కోఅప్షన్ సభ్యుడు సుఖేందర్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న చైర్‌పర్సన్ ఉమారాణి

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

మెట్‌పల్లి: పెద్దపల్లిలో మాజీ మంత్రి శ్రీధర్‌బాబును అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రతిపక్ష నేతల పట్ల ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని, లేకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పట్టణాధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్, రాజయ్య, అబ్దుల్ హఫీజ్, ప్రవీణ్, ప్రేమ్, శేఖర్, పీఎస్‌రెడ్డి, షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ప్రయోజనం



మున్సిపాలిటీలో నమోదు

➡ నూతన దంపతులకు వెసులుబాటు

➡ అవగాహన లేక నమోదు కాని వివాహ రిజిస్ట్రేషన్‌లు



జగిత్యాల: వివాహ బంధాన్ని ప్రభుత్వపరంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలుంటాయి. వివాహం జరిగిన వెంటనే దంపతులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే చట్టపరమైన హక్కులు వర్తించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది. ప్రజలకు మున్సిపాలిటిల్లో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకుంటారని అవగాహన లేదు. పెళ్లి అయిన ప్రతి జంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూములు రిజిస్ట్రేషన్లు, ముటేషన్లు తదితర పనులపై బిజీగా ఉండటంతో నూతన దంపతులకు రోజుల తరబడి తిరగాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఈ ఇబ్బందులను గమనించి గతంలోనే మున్సిపాలిటీల్లోనూ వివాహ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అనుమతించింది. వివాహ నమోదు ప్రక్రియను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మున్సిపాలిటీలకు వివాహ నమోదు బాధ్యతలను అప్పగించింది. దీనిపై పెద్దగా ప్రచారం లేకపోవడంతో వివాహాల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన దంపతులే లేరు. కానీ బల్దియా పరిధిలోకి వచ్చిన వారు మాత్రమే దీనికి అర్హులు. మున్సిపాలిటీల్లో వివాహం అయిన సంవత్సరంలోపు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం ఉంటుంది. 21 రోజుల్లో దరఖాస్తులు చేసుకుంటే ఉచితంగానే ప్రక్రియ పూర్తి చేస్తారు. లేనిచో అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

కావాల్సిన ధ్రువపత్రాలు

- ఎసెస్సీ మెమో, ఆధార్‌కార్డు, దంపతుల పెళ్లిఫొటోలు, పెళ్లిపత్రిక, ముగ్గురు సాక్షులు కావాల్సి ఉంటుంది.
- ఎసెస్సీ మెమో, ఆధార్‌కార్డులపై గెజిటెడ్ అటాచ్డ్ చేయించాల్సి ఉంటుంది.

ప్రయోజనాలు

- రిజిస్ట్రేషన్ నమోదుతో చట్టపరమైన హక్కులు వర్తించడంతో పాటు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది.
- స్త్రీలకు వివాహ సంబంధమైన పూర్తి భద్రత ఏర్పడుతుంది.
- రిజిస్ట్రేషన్ చేయించుకుని ధ్రువపత్రాలు పొందిన భార్యభర్తలకే విదేశాలకు అనుమతిస్తారు.
- న్యాయసంబంధమైన విషయంలో వీటి ద్వారా స్త్రీలు తమకు రావాల్సిన ప్రయోజనాలు పొందవచ్చు.

మున్సిపాలిటీల్లో నమోదు చేసుకోవచ్చు



వివాహ రిజిస్ట్రేషన్ నమోదును మున్సిపాలిటీల్లోనూ చేయించుకోవచ్చు. కానీ బాల్దియా పరిధిలోకి వచ్చే దంపతులకు మాత్రమే. ప్రభుత్వం గతంలోనే అవకాశం కల్పించింది. కానీ ఎక్కువ శాతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే చేసుకుంటున్నారు. బల్దియాలో కూడ చేసుకోవచ్చు.

– సంపత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

ఓవైపు పంటను ఆశించిన పురుగులు.. మరోవైపు దిగుబడి దిగులు.. ఈ నేపథ్యంలో ఏ రైతైనా పంటను కాపాడుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతాడు. ఈక్రమంలో పురుగు మందుల పిచికారికి పూనుకుంటాడు. అయితే ఇక్కడే అసలు విషయాన్ని మరిచిపోతున్నాడు రైతన్న. పురుగు మందులో ఉండే రసాయనాలను లెక్క చేయకుండా.. ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకుండా పంటలపై పిచికారి చేస్తున్నాడు. ఈ సమయంలో ఆ రసాయనాలను పీల్చుకొని అనారోగ్యం బారిన పడుతూ మృత్యువాత పడుతుండడం విచారకరం. ఈ నిర్లక్ష్యం కారణంగా మృతుడి కుటుంబసభ్యులు దిక్కు లేని వారవుతున్నారు. పిచికారి చేస్తున్నప్పుడు కచ్చితంగా గ్లౌజ్‌లు, శరీరం కనబడకుండా దుస్తులు ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు. అన్నదాతలు తస్మాత్ జాగ్రత్త..



“జమ్మికుంట మండలం కోరపల్లి పరిధిలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన బౌతు యాదగిరి(41) ఆదివారం తన పత్తి చేనులో పురుగుల మందు పిచికారి చేశాడు. ఇంటికి వచ్చి, నీళ్లు తాగాడు. కొంతసేపటికి వాంతులు చేసుకుని అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబసభ్యులు హుటాహుటిన ఆటోలో ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గ మధ్యలో మరణించాడు.”

ప్రాణం తీస్తున్న పిచికారి

☛ పంటను కాపాడుకుందామని పురుగు మందు పిచికారి చేస్తున్న రైతులు

☛ కనీస జాగ్రత్త చర్యలు తీసుకోని వైనం

☛ ఉమ్మడి జిల్లాలో 30 రోజుల్లో నలుగురి మృత్యువాత

జగిత్యాలఅగ్రికల్చర్: వ్యవసాయ శాస్త్రవేత్తలు అధిక దిగుబడినిచ్చే రకాలను రూపొందిస్తుండగా.. పంటలపై ఆశించే చీడపీడల నుంచి రక్షణ పొందేందుకు రైతులు క్రిమిసంహారక మందులను వాడడం పరిపాటిగా మారింది. ఆయా పంటలకు జరిగే నష్టంలో దాదాపు 20–25 శాతం నష్టం చీడపీడల వల్లే కలుగుతున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పురుగు మందులు ఆయా పంటలపై పిచికారి చేయడంలో రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో అక్కడికక్కడే మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నెల వ్యవధిలో నలుగురు అన్నదాతలు చనిపోయారు.

అవసరమైతేనే పురుగు మందులు

రైతులకు పురుగు మందుల వాడకంపై పెద్దగా అవగాహన ఉండడం లేదు. గ్రామాల్లోని ఫర్టిలైజర్ డీలర్లు, పురుగు మందుల వ్యాపారులు చెప్పే మందులనే పిచికారి చేస్తున్నారు. ఒక్కో కంపెనీ తయారు చేసే మందు ప్రభావం ఒక్కో రకంగా ఉంటుంది. అది పిచికారి చేసే మనిషిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏ పురుగుకు ఏ మందు కొట్టారో రైతులకే తెలియని పరిస్థితి నెలకొంది. మందును పంటలపై పిచికారి చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా రైతులకు తెలియడం లేదు. కొన్ని పిచికారి చేసే రసాయన మందులు ఘాటైన వాసన కలిగి ఉంటే, కొన్ని మందులు తేలికగా ఉంటాయి. రైతులు ఇవేమి పట్టించుకోకుండా, ఇష్టం వచ్చినట్లు మందును పిచికారి చేస్తూ ప్రాణం మీదికి తెచ్చుకుంటున్నారు.



పిచికారి చేసేప్పుడు జాగ్రత్త

రసాయన మందు ప్రభావం పిచికారి చేసే వ్యక్తిపై లేకుండా జాగ్రత్త తీసుకోవాలి. చాలామంది పిచికారి చేసేప్పుడు బీడీలు, సిగరెట్లు తాగడం, పాన్ పరాగ్, గుట్కా నమలడం వంటివి చేస్తుంటారు. భోజనం వేళ అయితే సబ్బుతో కడుక్కోకుండానే అన్నం తింటుంటారు. దీంతో మందు ప్రభావం మనకు తెలియకుండానే వివిధ రూపాల్లో మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. మనిషి నాడీ, శ్వాస వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీనికితోడు పిచికారి చేసేప్పుడు గాలి ఏ వైపు నుంచి వీస్తుందో గమనించక పిచికారి చేస్తుంటారు. పిచికారి చేసే మందు ముక్కు ద్వారా శరీరంలోకి వెళ్తుంది. దీంతో వాంతులు కావడం, తల తింపడం, శరీరమంతా చెమటలు పట్టడం జరుగుతుంది. రసాయన మందు పిచికారి చేసేప్పుడు తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు వేసుకోవాలి. పిచికారి చేసే స్ప్రేయర్‌కు లీకేజీలు లేకుండా చూసుకోవాలి. పిచికారి చేసే సమయంలో గాలి ప్రభావంతో కళ్లలో మందు పడకుండా కళ్లద్దాలు కూడా పెట్టుకోవాలి. శరీరంపై రసాయన మందు పడకుండా లూజు దుస్తులు ధరించాలి. పిచికారి పూర్తయిన తర్వాత తలపైభాగం నుంచి స్నానం చేయాలి. పిచికారి చేసే వ్యక్తికి ఏమైనా గాయాలై ఉంటే, ఆ గాయాలు కనబడకుండా ప్లాస్టర్ వేసుకోవాలి. లేదంటే తొందరగా రసాయన ప్రభావం ఆ పుండ్లపై పడుతుంది. పిచికారి చేసిన సమయంలో అనారోగ్యం కలిగితే, వెంటనే సమీపంలోని వైద్యుడి వద్దకు తీసుకెళ్లాలి. వైద్యుడికి మందు ప్రభావం తెలిసేందుకు, పిచికారి చేసిన మందును కూడా డాక్టర్‌కు చూపించాలి.

పురుగు మందులు ఎప్పుడు వాడాలంటే..



చాలామంది రైతులకు పురుగు మందులు ఎప్పుడు పిచికారి చేయాలో తెలియడం లేదు. పంట పొలాల్లో ఏమాత్రం పురుగు కనిపించినా వెంటనే పురుగు మందులను పిచికారి చేయడం చాలామంది రైతులకు అలవాటుగా మారింది. దీనివల్ల రైతుకు శ్రమతోపాటు ఆర్థికంగా కూడా నష్టం కలుగుతుంది. ముందుగా మనం సాగు చేసిన పంటను ప్రతి రెండు, మూడు రోజులకోసారి పరిశీలించాలి. పంటకు ఏ పురుగు వల్ల ఎలాంటి నష్టం జరుగుతుందనే దానిపై అవగాహన కలిగి ఉండాలి. పంటలకు చీడపీడలు ఆశించినప్పుడు రైతులు తమకు తోచిన లేదా తోటి రైతులు చెప్పిన పురుగు మందులను వాడడం పరిపాటిగా మారింది. పురుగు మందులను పదేపదే వాడుతుండడంతో వాతావరణ కాలుష్యంతోపాటు తినే ఆహార పదార్థాలు పురుగు మందుల అవశేషాలతో కలుషితమవుతున్నాయన్న విషయం గ్రహించడం లేదు. రైతులు చీడపీడలు సోకిన మొక్కను వ్యవసాయాధికారికి లేదా వ్యవసాయ శాస్త్రవేత్తకు చూపించి, సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. కేవలం పత్తి పంటను రక్షించేందుకు ఇటీవల 10–15సార్లు వివిధ రకాల పురుగు మందులను అధిక మోతాదుల్లో విచక్షణారహితంగా వాడుతున్నారని ఓ సర్వేలో తేలింది.

జాగ్రత్తలు తీసుకోవడం లేదు



పురుగు మందులు పిచికారి చేసేప్పుడు రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఒక్కో మందు ప్రభావం ఒక్కో రకంగా ఘాటైన వాసన ఉంటుంది. ఆ మందులను పిచికారి చేసినప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణం మీదకు వచ్చే అవకాశం ఉంటుంది. పిచికారి చేసేవారు తప్పనిసరిగా గ్లౌజ్‌లు, శరీరం కనబడకుండా దుస్తులు ధరించాలి.

– డాక్టర్ మల్లారెడ్డి, సీనియర్ ప్రొఫెసర్, పొలాస

అవసరం మేరకే వాడాలి



అవసరం మేరకే పురుగు మందులు పిచికారి చేయాలి. చాలామంది రైతులు అవసరం ఉన్నా, లేకున్నా పురుగు మందులు పిచికారి చేయడం ఇటీవల బాగా పెరిగింది. ఏ పురుగైనా తీవ్ర నష్టం చేసినప్పుడు మాత్రమే పురుగు మందు పిచికారి చేయాలి. కాని చాలామంది డీలర్లు చెప్పారని అవసరానికి మించి మోతాదును పంటలపై పిచికారి చేస్తున్నారు. ఇది మానుకోవాలి.

– డాక్టర్ వెంకటయ్య, సీనియర్ శాస్త్రవేత్త, పొలాస



ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా పురస్కారం

ఈల.. భళా..

- ఈలపాటతో గుర్తింపు పొందిన నర్సయ్య
- తెలంగాణలో ఒకేఒక్కడు
- మూడు దశాబ్దాల క్రితమే ఈలరత్న బిరుదు
- నేడు హైదరాబాద్‌లో ఘన సత్కారం

“‘ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు సినీ పరిశ్రమలో ఈలపాట రఘురామయ్య ప్రసిద్ధుడు. తెలంగాణలో అరుదైన ఈ కళను సొంతం చేసుకున్న ఒకేఒక్కడు గడ్డం నర్సయ్య’ ఇది మంత్రి కేటీఆర్ ప్రశంస.”

శ్రుతి సహిత సంగీతానికి లయబద్ధమైన సాహిత్యం తోడైతే పరవశించని మనసు, స్పందించని మనిషి ఉండడు అంటుంటారు. సంగీతానికి ఉన్న మహత్యం కూడా అదే. యాదృచ్ఛికంగా ప్రారంభమైన ఈల వేసే ప్రక్రియను, ఈలతో పాటలు ఆలపించడాన్ని తదేక దీక్షతో సాధన చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు గడ్డం నర్సయ్య. ఒక భాషలో ఆలపించే గీతం బహుశా ఆ భాష తెలిసినవాళ్లనే స్పందింపజేస్తుంది. అయితే భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల్లో సుప్రసిద్ధ గీతాలను తన ఈలతో ఆలపించి అన్ని వర్గాలవారిని అలరించారు. ఆయనను గురువారం హైదరాబాద్‌లో సినీ కల్చరల్ అకాడమీ, జంట నగరాల సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించనున్న సందర్భంగా కథనం.

సిరిసిల్లకల్చరల్: సిరిసిల్ల జిల్లాకేంద్రానికి చెందిన గడ్డం ఎలయ్య–వెంకవ్వ దంపతుల ఐదుగురి సంతానంలో పెద్దవాడు నర్సయ్య. వ్యవసాయ నేపథ్య కుటుంబంలో జన్మించినా.. పట్టభద్ర విద్యను అభ్యసించారు. అనంతరం జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే ఈలపాటను సాధన చేశాడు. ఆ కాలంలోనే సాంస్కృతిక కార్యక్రమాలపై అనురక్తితోపాటు తన ప్రతిభాప్రదర్శనతో అందరిలో భిన్నంగా కనిపించాలనే తాపత్రయం ఉండేది.

ప్రముఖుల ప్రశంసలు

- 1988 సెప్టెంబర్ 19న ఆకాశవాణిలో యువవాణి శీర్షికన నర్సయ్య ఈలపాటల కార్యక్రమాన్ని సుమారు 25 నిముషాలపాటు ప్రసారం చేశారు.
- 1992లో ఏపీ శాసనసభ స్పీకర్ శ్రీపాదరావు ప్రశంసలు అందుకున్నారు.
- డిసెంబర్ 27, 2011న ఈలతో జనగణమన గీతాన్ని ప్రముఖుల సమక్షంలో ఆలపించారు.
- తన ఈలపాటలతో ప్రత్యేకంగా రూపొందించిన వాయులీన స్వరాంజలి పేరుతో సీడీని హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

అవార్డులు.. రివార్డులు

- 1992లో సినీ గాయని, గాయకుల సంఘం సారథ్యంలో నిర్వహించిన రాజ్‌కపూర్ స్మారక పురస్కారం పొందారు.
- 1984 నవంబర్ 14 సీనియర్ నటి జమున సమక్షంలో నీ మది చల్లగా అనే సినీ గీతంతోపాటు ప్రజాదరణ పొందిన పలు గీతాలను ఈలతో ఆలపించి ప్రశంసలు అందుకున్నారు.
- 1985 సెప్టెంబర్‌లో అప్పటి జస్టిస్ అమరేశ్వరి చేతులమీదుగా ఈల కోకిల బిరుదును అందుకున్నారు.
- 1986 ఆగస్టు 24న ప్రసిద్ధ గాయని లతామంగేష్కర్ ఆలపించిన ఏ మేరీ వతన్‌కీ లోగోం అనే హిందీ గీతాన్ని ఈలతో ఆలపించారు. అప్పటి గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి చేతులమీదుగా ఈలరత్న బిరుదును అందుకున్నారు.
- 2005 ఆగస్టు 4న సిరిసిల్ల నాగుల మల్లయ్య స్మారక పురస్కారం స్వీకరించారు.
- జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా ప్రభుత్వం రూ.1,00,116 అందించి ఘనంగా సత్కరించింది.